నమస్తే తెలంగాణ

నల్లగొండ

వాతావరణం
గరిష్ఠం 29.4⁰
కనిష్ఠం 15.0⁰

గురువారం 4, జనవరి 2018 ntnews.com ntnalgonda.com పేజీలు : 16



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

స్వచ్ఛ పట్టణాలు


ఉమ్మడి జిల్లాలోని పట్టణాలన్నీ బహిరంగ మల విసర్జన రహిత గుర్తింపు సాధించాయి. గతంలోనే సూర్యాపేట, హుజూర్‌నగర్ ఓడీఎఫ్‌గా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. తాజాగా కోదాడ, భువనగిరి, మిర్యాలగూడ, నల్లగొండను సైతం పరిగణించింది. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా అర్హులంతా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయడంతోపాటు అవసరమైన మేరకు పబ్లిక్ టాయిలెట్లను నిర్మించడం, వాటిని స్వచ్ఛందంగా పర్యవేక్షిస్తున్న ఫలితంగా ఈ గౌరవం దక్కింది. దేవరకొండలోనూ ఇప్పటికే అర్హులందరికీ మరుగుదొడ్లు నిర్మించగా.. కేంద్ర ప్రభుత్వ పరిశీలన పూర్తి కావాల్సి ఉంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోని క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) ప్రకటించిన ఓడీఎఫ్ హోదాతో.. పురపాలికలన్నీ ఇప్పుడు స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో మెరుగైన స్థానం సంపాదించడం పైనే దృష్టి కేంద్రీకరించాయి.

– నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ

వివరాలు 14లో...

- నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరికి ఓడీఎఫ్ గుర్తింపు
- స్వచ్ఛ భారత్ మిషన్‌లో నూరు శాతం మరుగుదొడ్లు పూర్తి
- ప్రతి పట్టణంలో అవసరం మేరకు పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం
- గతంలోనే సూర్యాపేట, హుజూర్‌నగర్‌కు ఓడీఎఫ్ హోదా
- దేవరకొండలోనూ ఇప్పటికే 100శాతం పూర్తయిన నిర్మాణం
- ఉమ్మడి జిల్లా పట్టణాలన్నీ బహిరంగ మల విసర్జన రహితాలే
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పురపాలికల్లో స్వచ్ఛత

పట్టణం	దరఖాస్తులు	తిరస్కరణ	మంజూరు	నిర్మాణం పూర్తి
నల్లగొండ	6616	2095	4521	4521
మిర్యాలగూడెం	3331	1231	2080	2080
కోదాడ	2500	252	2248	2248
సూర్యాపేట	2341	474	1867	1867
భువనగిరి	1210	253	957	957
హుజూర్‌నగర్	2195	137	2058	2058
దేవరకొండ	1343	271	1072	1072



సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు

ప్రతీ పైసా సద్వినియోగం చేయాలి

- ఆలయాభివృద్ధితో పాటు భక్తులకు సౌకర్యాలపై దృష్టి సారించాలి
- చెర్వుగట్టు ఆలయ భూమి అన్యాక్రాంతంపై చర్యలు
- పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ సభలో మంత్రి జగదీశ్‌రెడ్డి

రాష్ట్రంలో ప్రసిద్ధ శైవ క్షేత్రంగా పేరొందిన చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరుడికి లభించే ఆదాయాన్ని ఆలయాభివృద్ధితో పాటు భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడానికి ఖర్చు చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కోరారు. బుధవారం నూతన పాలకవర్గ మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అన్యాక్రాంతమైన దేవస్థాన భూములపై విచారణ జరిపించి స్వాధీనపర్చుకుంటామని స్పష్టం చేశారు.

– నార్కట్‌పల్లి

వివరాలు 16లో...

నర్సరీలో ప్రతీ మొక్క బతకాలి

- అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి
- నిర్లక్ష్యంపై మండిపడ్డ హరితహారం ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్
- చందంపేట మండలం కోరుట్లలో నర్సరీ పరిశీలన



చందంపేట మండలం కోరుట్ల వద్ద నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న సీఎం కార్యాలయం ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్

3 లో..

సంక్షేమంపై విజిలెన్స్

- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పరిశ్రమల విభాగాల్లో తనిఖీ
- అర్హులు, పథకాలు మంజూరైన వారి జాబితా సేకరణ
- నిధుల వినియోగంపై అభియోగాలున్న శాఖలపై నజర్
- ప్రతీ అర్హుడు లబ్ధి పొందాలన్నదే ఆలోచనగా చర్యలు..



బడ్జెట్ సాక్షిగా పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన రాష్ట్ర సర్కారు.. క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై దృష్టిసారించింది. ప్రతి పైసా అర్హులకు అందేలా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పథకాల అమలు తీరుపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఏడేళ్లుగా విడుదలైన నిధులు, వాటి వినియోగం, అర్హులతో పాటు లబ్ధిదారుల జాబితాను అధికారులు పరిశీలిస్తున్నారు. ఆయా శాఖల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరిస్తూనే ఆరోపణలు వచ్చిన శాఖలపై క్షుణ్ణంగా పరిశీలన చేపట్టారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్లతో పాటు పరిశ్రమల శాఖల ద్వారా వినియోగించిన నిధుల వివరాలపై కూపీ లాగుతున్నారు. మరోవైపు ఇరిగేషన్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ పనులపై పూర్తిస్థాయిలో విచారణ ప్రారంభమైంది.

– నీలగిరి

7 లో..

క్రైం ఖబర్

పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు

ఎస్పీ	శ్రీనివాసరావు	9440795600
ఏఎస్పీ	పద్మనాభరెడ్డి	9440795601
శంకరయ్య(నల్లగొండ)	ఎక్సైజ్ సూపరింటెండెంట్	9440902629
శ్రీనివాసరావు	ఏఆర్ డీఎస్పీ	9440795609
మనోహర్	ఇంటెలిజెన్స్ డీఎస్పీ	9440700191
ప్రభాకర్	ఏసీబీడీఎస్పీ(నల్లగొండ)	7382625525
అనురాధ	సీఐ మహిళా పోలీస్‌స్టేషన్	9440795651
సుధాకర్	నల్లగొండ డీఎస్పీ	9440795655
శ్రీనివాస్	మిర్యాలగూడ డీఎస్పీ	9440795636
రవికుమార్	దేవరకొండ డీఎస్పీ	9440795638
ఆదిరెడ్డి	ట్రాఫిక్‌సీఐ(నల్లగొండ)	9440795624
శ్రీనివాస్	వన్‌టౌన్ సీఐ(నల్లగొండ)	9440795631

whats app no. 9100941400

Nalgonda District Police

తక్షణ పోలీస్ సాయానికి 100కు డయల్ చేయండి

రైలు కిందపడి యువకుడి బలవన్మరణం

- వెలుగు చూసిన సూసైడ్ నోట్
- ఆశించిన ఉద్యోగం సాధించలేకపోయాననే బాధతో ఆత్మహత్య చేసుకున్నాడంటున్న కుటుంబ సభ్యులు


రోదిస్తున్న మృతుడి తల్లి, (ఇన్‌సెట్‌లో మృతుడు సురేష్ ఫైల్ ఫొటో)

మిర్యాలగూడ రూరల్ : హమాలీ పనిచేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తూ పెద్ద కొడుకును బీటెక్ వరకు చదివించి ఆశలన్నీ అతనిపైనే పెట్టుకున్న నిరుపేద తల్లి తండ్రులకు పుత్రశోకమే మిగిలింది. చేతికి అంది వచ్చిన కొడుకు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడంతో తల్లితండ్రులు తల్లడిల్లిన హృదయ విదారక ఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక గణేష్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఎలిజర్ల యాదయ్య, యాదమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. అందులో మొదటి వాడు సురేష్(24) బీటెక్ పూర్తి చేశాడు. హైదరాబాద్‌లో గత కొంతకాలంగా ప్రైవేట్ ఉద్యోగం చేసిన సురేష్ పది రోజుల క్రితం మిర్యాలగూడకు వచ్చాడు. ఏం జరిగిందో తెలియదు కాని ఈ నెల 2 మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండా వద్ద 112 కిలోమీటర్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గుర్తిం చి రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పట్టణంలో ఏరియా దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ అచ్యుతం తెలిపారు.

తమ్ముడ్ని.. చెల్లిని బాగా చూసుకో నాన్న..


రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన సురేష్ బ్యాగులో సుసైడ్ నోట్ లభ్యమైంది. అమ్మా నీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేను...మళ్లీ నీ కడుపున పుట్టి మంచిగా చూసుకుంటా ..నాన్న తమ్ముడి, చెల్లిని బాగా చూసుకో అంటూ రాసి ఉంది. ఆశించినస్థాయి ఉద్యోగం రాలేదని మనస్థాపానికి గురై సురేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. చెప్పకుండా మనసులో ఇంత బాధపెట్టుకున్నావా.. అంటూ కుటుంబ సభ్యులు రోదించిన తీరు పలువురిని కంట తడిపెట్టించింది.

మహిళ గొంతు కోసి రూ.5వేలు అపహరణ


దుండగుల దాడిలో గాయపడ్డ మహిళ

సూర్యాపేటటౌన్ : గుర్తు తెలియని వ్యక్తులు మహిళపై కత్తితో దాడి చేసి గొంతుకోసి రూ. 5వేలు నగదును అపహరించుకుపోయిన ఘటన పట్టణ పోలీస్‌స్టేసన్ పరిధిలోని చంద్రన్నకుంటలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రన్నకుంటలో నివాసం ఉంటుకున్న సంకురుశెట్టి సౌజన్య తన ఇంటి వద్దనే చిన్న కిరాణ షాపు పెట్టుకొని వ్యాపారం చేసుకుంటుంది. కాగా మంగళవారం రాత్రి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి సౌజన్యపై దాడి చేసి గొంతుకోసి కొట్టులో ఉన్న రూ.5వేల నగదును అపహరించుకుపోయారు. బాధితురాలిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పట్టణ సీఐ శివశంకర్ బాధితురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య


నాగరాజు మృతదేహం

చిలుకూరు : పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని దుదియతండాలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బాణోతు నాగరాజు(23) మద్యానికి బానిసై కొంతకాలంగా మతిస్థిమితం కొల్పోయాడు. బుధవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు 108లో బాధితుడి తరలించే క్రమంలో మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మృతుడి తల్లి విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నర్సయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కోదాడ దవాఖానాకు తరలించారు.

విద్యుదాఘాతంతో టిప్పర్ డ్రైవర్ మృతి

మఠంపల్లి : విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని నాగార్జున సిమెంట్స్ కర్మాగారం సమీపంలో చోటు చేసుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం .. మట్టపల్లి గ్రామానికి చెందిన మురుగుపుడి సాగర్ (28) టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఎన్‌సీఎల్ కర్మాగారం సమీపంలో టిప్పర్ హైడ్రాలిక్ మరమ్మతులకు గురికావడంతో పైకి లేపి రిపేర్ చేస్తుండగా విద్యుత్ హైటెన్షన్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్ఐ జానయ్య తెలిపారు.

బ్యాంకును మోసగించిన సిబ్బంది అరెస్టు

- రూ.20లక్షల విలువైన ఇంటి స్థలాల దస్తావేజులు, రూ. 5లక్షల నగదు స్వాధీనం
- కేసు వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీనివాస్


విలేకరులకు కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో గతేడాది రూ. 2.86 కోట్లు కాజేసిన కేసులో ప్రధాన నిందితుడు బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్‌కుమార్ తోపాటు మరో ముగ్గురు మహిళలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం టూటౌన్ పోలీసుస్టేషన్లో విలేకరులకు ఆయన వివరాలు వెల్లడించారు. పట్టణంలోని సీతారాంపురం కాలనీలో గల ఏపీజీవీబీలో ఫీల్డ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న తాళ్ల సంతోష్‌కుమార్ పట్టణ సమాఖ్య లీడర్ బత్తిని సోమీదేవి, మెప్మాలో పని చేస్తున్న ఆకారపు జానకి, కందిబండ రేవతి సహకారంతో బ్యాంకులో 60సంఘాల పేరులో మోసపూరిత ఖాతాలు తెరిచి ఘరానా మోసానికి పాల్పడి రూ. 2 కోట్ల 86 లక్షల 85 వేల 661 కాజేశాడు. కాగా బ్యాంకు తనిఖీల్లో ఘరానా మోసాన్ని గుర్తించిన బ్యాంకు మేనేజరు లావూడి నరసింహ టూటౌన్ పోలీస్‌స్టేషన్లో 2016 నవంబరు లో ఫిర్యాదు చేశారు. 2016 అక్టోబరు నుంచి 2017 అక్టోబరు మధ్య మోసానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఎస్పీ శ్రీనివాసరావు కేసును విచారించేందుకు మిర్యాలగూడ డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించారు. విచారణలో లభించిన ఆధారాల ప్రకారం బుధవారం పట్టణంలోని రేవతి నివాసంలో సంతోష్‌కుమార్‌తోపాటు ముగ్గురు మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. ఫీల్డ్ ఆఫీసర్‌ను విచారించగా కాజేసిన డబ్బుల్లో తనకు సహకరించిన రేవతికి రూ.40 లక్షలు, జానకికి రూ.28 లక్షలు, సోమిదేవికి రూ.3లక్షల30 వేలు ఇచ్చినట్లు తెలిపాడు. సంతోష్‌కుమార్ బ్యాంకు అకౌంటులోని రూ.5లక్షలు, రేవతి, జానకిలకు చెందిన రూ.20 లక్షల విలువైన ఇంటి స్థలాలను దస్తావేజులను జప్తు చేసినట్లు తెలిపారు. కాగా విషయం మీడియాలో రాకుండా చూస్తానని ఓ మధ్యవర్తి చెప్పడంతో రూ.2 లక్షలు ముట్ట చెప్పినట్లు సంతోష్ విచారణలో పేర్కొన్నాడని, ఈ వ్యవహారంపైనా విచారణ చేపడతామని డీఎస్పీ తెలిపారు.

డబ్బులు సంపాదించాలనే తపనతో అడ్డదారి..

తక్కువ కాలంలో భారీగా డబ్బులు సంపాదించాలనే సంతోష్‌కుమార్ ఈ ఘరానా మోసానికి పాల్పడ్డాడు. సంతోష్ ఖమ్మంలోని అతడి బావ వరప్రసాద్ ఇంటికి వెళ్లిగా అనంతరాములు పరిచయమయ్యాడు. ఈ క్రమంలో మరికొంతమంది ఖాజామొయినుద్దీన్, గోపీకృష్ణ, విజయవాడకు చెందిన దుర్గతో పరిచయం పెట్టుకున్నాడు. వారు అద్భుతమైన రైస్ పుల్లింగ్ కాయిన్ ఇస్తామని దానికి రూ.2కోట్లు ఇవ్వాలని సంతోష్‌కు చెప్పారు. ఈ కాయిన్ విదేశాల్లో అమ్మితే కోట్ల రూపాయలు వస్తాయని చెప్పడంతో డబ్బుపై ఆశతో సంతోష్ ఈ నేరానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. రైస్ పుల్లింగ్ కాయిన్ ఇస్తామని చెప్పిన వారికి రూ. కోటి పైగా డబ్బు ముట్టజెప్పినట్లు డీఎస్పీ తెలిపారు. పూర్తిస్థాయిలో విచారించి నేరంతో సంబంధమున్న వారిని అరెస్టు చేస్తామని తెలిపారు. సమావేశంలో సీఐలు సాయిశ్వర్‌గౌడ్, ధనుంజయ్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్ఐలు శేఖర్, వెంకట్‌రెడ్డి, సిబ్బంది మట్టయ్య, నాగరాజు ఉన్నారు.

బాలికపై లైంగిక దాడికి యత్నం

పెన్‌పహాడ్ : బాలికపై లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిపై పెన్‌పహాడ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ కేటీ మల్లేష్ తెలిపిన ప్రకారం..గామానికి చెందిన ఓ బాలిక పత్తి కూలి నిమిత్తం గ్రామ శివారులోని వ్యవసాయ భూమికి వెళ్లింది. గమనించిన అదే గ్రామానికి చెందిన లక్కపాక నరేందర్ కాపు గాసి పత్తి చేలో బాలికపై లైంగిక దాడికి యత్నించాడు. ఎలాగోఅలా అతడి బారి నుంచి తప్పించుకున్న బాలిక ఇంటికి చేరుకొని తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలు ఫిర్యాదు నిందితుడు నరేందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్సపొందుతూ గీత కార్మికుడు మృతి

చండూరు : తాడిచెట్టుపై నుంచి కిందపడి తీవ్రగాయాలపాలై చికిత్సపొందుతూ గీతకార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని తాస్కానిగూడెంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొంపల్లి అంజయ్య (48) వృత్తిరీత్యా గీత కార్మికుడు. ఈనెల 1న అంజయ్య తాడిచెట్టు ఎక్కిగా ప్రమాదవశాత్తు జారి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్సనిమిత్తం హైదరాబాద్ తరలించి ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పారు. పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, నలుగురు కుమారులతోపాటు కుమార్తె ఉన్నారు.

సాగర్ కాల్వలో గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

వేములపల్లి : సాగర్ ఎడమ కాల్వలో గల్లంతైన మిర్యాలగూడలోని ఇస్లాంపురం ప్రాంతానికి చెందిన విద్యార్థి అనాస్ (18)మృతదేహం లభించినట్లు ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ తెలిపారు. ఈనెల 1న అనాస్ తన స్నేహితులతో కలసి వేములపల్లి వద్ద గల సాగర్ కల్వాకు వెళ్లారు. ప్రమాదవశాత్తు కాల్వలో పడి గల్లంతయ్యాడు. తండ్రి అన్వర్‌పాష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు గాలించగా పెన్‌పహాడ్ మండలం అన్నారం సమీపంలో బుధవారం అనాస్ మృతదేహం లభ్యమైందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం ఏరియా దవాఖానకు తరలించారు.

సాగర్ ఎడమ కాల్వలో వ్యక్తి గల్లంతు


రామలింగయ్య (ఫైల్ ఫొటో)

గరిడేపల్లి : సాగర్‌ఎడమ కాల్వలో ఈదుతూ ఇవతలి ఒడ్డు నుంచి అవతలి ఒడ్డుకు వెళ్తున్న క్రమంలో వ్యక్తి గల్లంతైన ఘటన మండలంలోని పొనుగోడు గ్రామంలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గరిడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన యల్లావుల రామలింగయ్య(45) అనే వ్యక్తి మంగళవారం గ్రామానికి చెందిన మరో ఇద్దరితో కలిసి గ్రామానికి దగ్గరల్లోని రిజర్వాయర్ సమీపంలో కాల్వకు అవతలి వైపున ఉన్న పొలంలో పనులు చేసేందుకు కాల్వలో ఈదుతూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు గల్లంతైనట్లు తెలిపారు. రామలింగయ్య కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.

గుంటకండ్ల సావిత్రమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తాం

- పేద విద్యార్థులను ట్రస్ట్ ద్వారా ఆదుకుంటాం
- మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత


మధ్యాహ్నభోజనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత

హాలియా, నమస్తే తెలంగాణ : దివంగత గుంటకండ్ల సావిత్రమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తామని, ఆమె పేరిట నెలకొల్పిన ట్రస్ట్ ద్వారా నిరుపేద విద్యార్థులను ఆదుకుంటామని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి, ఎస్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుంటకండ్ల సునీత అన్నారు. బుధవారం హాలియాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం జరిగి సమావేశంలో ఆమె మాట్లాడుతూ సావిత్రమ్మకు చదువన్నా, పేదవారన్నా ఎంతో అభిమానమన్నారు. ఆమె దాతృత్వం కలిగిన వ్యక్తి అని, కుటుంబ సభ్యులంతా కలిసి ఆమె ఆశయాలను కొనసాగిస్తామన్నారు. 8వ తరగతి వరకే చదువుకున్నప్పటికీ సావిత్రమ్మ చదువులో అందరూ ఉన్నత స్థానానికి చేరాలని ఆశించే వారన్నారు. గ్రామంలోని అనేక మంది చదువుకునే పేద విద్యార్థులను చేరదీసి అన్ని విధాల ఆదుకునే వారన్నారు. ప్రతి రోజు తమ ఇంట్లో 10 నుంచి 20 మందికి భోజనం పెట్టేదన్నారు. ఆమె స్ఫూర్తిని కొనసాగించేందుకు ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. సిద్ధిపేట, సూర్యాపేటల్లో ఇప్పటికే వివిధ కార్యక్రమాలను చేపట్టామన్నారు. పేద విద్యార్థులు చదువుకునేందుకు కావాల్సిన పుస్తకాలు, ఫీజులతో పాటు అన్ని విధాలుగా సహాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. హాలియా జూనియర్ కళాశాలలో బాలబాలికలకు కావాల్సిన క్రీడా కిట్‌లను అందచేస్తానని, కళాశాల ప్రహరీతో పాటు ఇతర సమస్యలను మంత్రి జగదీష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాలలో డిజిటల్ తరగతి గదిని ఆమె ప్రారంభించారు. టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు తన సొంత ఖర్చుతో ఉన్నత చదువు చదివిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సతీమణి సునీతను కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ అస్మాతయ్యబా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎంసీ. కోటిరెడ్డి, ఇంటర్ జిల్లా విద్యాధికారి హన్మంత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల మాజీ అభివృద్ధి కమిటీ చైర్మెన్, జిల్లా నాయకుడు మలిగిరెడ్డి లింగారెడ్డి, ఎంపీపీలు అల్లి నాగమణి పెద్దిరాజు, వస్తపురి మల్లిక, జడ్పీటీసీ ప్రేమలత, మాజీ ఆర్ఐఓ మెరుగు భాస్కర్‌రెడ్డి, నాయకులు కేవీ.రామారావు, రావుల చినభిక్షం, కర్నాటి విజయ భాస్కర్‌రెడ్డి, జటావత్ రవినాయక్, కూరాకుల వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి పద్మ, ఆదిరెడ్డి అచ్చమ్మ, మాజీ ప్రిన్సిపాల్ వెంగళ్‌రావు, అధ్యాపకులు వర్కాల ఆదిరెడ్డి, ఫౌండేషన్ సీఈఓ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల సతీమణి సునీత

నర్సరీల్లోని ప్రతి మొక్క బతకాలి

- సీఎం కార్యాలయ ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్


నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న ప్రియాంక వర్గీస్, కలెక్టర్ ఉప్పల్

చందంపేట : అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీల్లోని ప్రతి మొక్క బతికేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, మొక్కలు ఎండితే మాత్రం సహించేది లేదని సీఎం కార్యాలయ ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా చందంపేట మండలంలోని మురుపునూతల గ్రామ పరిధిలోని కోరుట్ల సమీపంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీని ఆమె జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌తో కలిసి సందర్శించారు. నర్సరీలో కొన్ని మొక్కలు ఎండిపోయి ఉండడంపై అధికారులను అడిగారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించి మొక్కలను నాటాలని సూచిస్తున్నారని, ఆ మొక్కలు ఎండిపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్రంలో హరితహారం కార్యక్రమం కోసం రూ. 80 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. నర్సరీల్లోని కూలీలకు కూడా వేతనాలను వెంటనే చెల్లిస్తామన్నారు. మళ్లీ పదిరోజుల్లో వచ్చి మొక్కలను పరిశీలిస్తానన్నారు. జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 154 నర్సరీల్లో మొక్కలను పెంచే విధంగా అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. చందంపేట మండలంలోని 6 నర్సరీల్లో సుమారు 4 లక్షల మొక్కలు ఉన్నాయని అటవీ శాఖ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఆమె వెంట జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, డీఎఫ్ఓ శాంతారామ్, దేవరకొండ ఆర్డీఓ లింగ్యా నాయక్, ఎఫ్‌డీఓలు సుదర్శన్ రెడ్డి, జి.రవి, ఎఫ్ఆర్ఓ సర్వేశ్వర్, తహసీల్దార్ గిరి శంకర్, ఎంపీడీఓ రామకష్ణ, డీటీ రషీద్, ఏపీఓ శ్రీనివాస్ రావు, వీఆర్ఓ రాజవర్దన్ రెడ్డి, బీట్ ఆఫీసర్లు ఉన్నారు.

యదాద్రీశుడికి ఆరాధనలు



యాదగిరిగుట్ట టౌన్: యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహస్వామి వారి ఆలయంలో బుధవారం శ్రీవారికి ఆరాధనలు జరిగాయి. ఉదయం బాలాలయంలో శ్రీవారిని అభిషేకింకి అర్చనలు చేశారు. మండపంలో అష్టోత్తర పూజలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం కొండకు చేరుకున్న భక్తులు బుధవారం ఉదయం విష్ణుపుష్కరిణిలో స్నానమాచరించిన భక్తులు క్షేత్రపాలక శ్రీఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు ధర్మదర్శనం క్యూలైన్లలో బారులు తీరారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్దనీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఉపాలయంలో శివునికి అభిషేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహనాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసీ వనంలో పార్కింగ్ సౌకర్యం కల్పించారు.

మునుగోడు

అభివృద్ధి చేసి చూపిస్తున్నా : ఎమ్మెల్యే

మునుగోడు : మునుగోడు నియోజకవర్గాన్ని కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తున్నానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కచలాపురం గ్రామానికి చెందిన టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు హైదరాబాద్‌లో ఆయన సమక్షంలో టీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. దేశంలోని అన్ని రాష్ర్టాలు తెలంగాణ వైపు చూస్తున్నాయన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్నారన్నారు. వెనుకబడిన మునుగోడులో అభివృద్ధి చేసి చూపిస్తున్నానన్నారు. త్వరలోనే నియోజకవర్గానికి 2లక్షల ఎకరాలకు సాగునీరందించి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. ఏ ఎన్నికల్లోనైనా టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలంతా భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. చేరిన వారిలో జెట్టి గణేష్, బోయపల్లి నర్సింహ, నీరుడు కృష్ణ, ఏర్పుల ఏడుకొండల్, రాజశేఖర్, జగన్‌గౌడ్, రంజాన్, లింగయ్య, రవి ఉన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బొడ్డు నర్సింహగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బండా పురుషోత్తంరెడ్డి, టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఏర్పుల నర్సింహ, జంగ మారయ్య, రవి, గురిజ సతీష్ పాల్గొన్నారు.


మునుగోడు : టీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి


చండూరు : సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

చండూరు : సీఎం సహాయనిధి పేదల పాలిట వరమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. అనారోగ్యానికి గురై ప్రైవేటు దవాఖానాల్లో చికిత్స పొందిన మండల పరిధిలోని పలువురికి బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. గట్టుప్పల గ్రామానికి చెందిన తిరందాసు శారద రూ. 22 వేలు, పుల్లెంల గ్రామానికి చెందిన ముక్కాంల నర్సింహకు రూ.10వేలు, మండల కేంద్రంలోని తాడిశెట్టి నర్సమ్మకు రూ.54వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ పేదల కోసం సీఎం సహాయనిధి ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తోకల వెంకన్న, మాజీ జడ్పీటీసీ నామని గోపాల్, ఎంపీటీసీ బండారు చంద్రయ్య, దోర్నాల విష్ణు, గోపిడి వెంకట్‌రెడ్డి, కోడి వెంకన్న, చెరుకు రాజు, రాఘవేందర్, వెంకటేశం, నర్సిరెడ్డి, వెంకట్‌గౌడ్, రాములు, శ్రీను, అంజయ్య ఉన్నారు.


మాట్లాడుతున్న జడ్పీటీసీ ఐతగోని సునీత

మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

శాలిగౌరారం : గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని జడ్పీటీసీ సభ్యురాలు ఐతగోని సునీతవెంకన్నగౌడ్ అన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు జీపీడీపీపై అందించే శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని ఆకారం గ్రామంలో పక్షనల్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసమావేశంలో ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాలను మరింత అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వలిశెట్టి చంద్రకళ, ఎంపీటీసీ వలిశెట్టి ఇందిర, గ్రామ కార్యదర్శి సరస్వతి, శిక్షకులు బుడిగె శ్రీనివాస్, శీలం వెంకన్న, ఉపసర్పంచ్ కారింగుల పాండు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

మునుగోడు : మండల పరిధిలోని పలివెల జడ్పీహెచ్‌ఎస్‌లో సావిత్రీబాయిపూలే 187వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సోమగాని సతీష్, టీపీయూఎస్ ప్రధాన కార్యదర్శి చలకలపల్లి పెంటయ్య సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి విద్యాదానం, సంస్కరణ చేసి వీర వనిత అని కొనియాడారు. మహిళా లోకానికి ఆమె చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి, జానకీరాణి, రాంభూపాల్, శోభారాణి పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో... మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే 187వ జయంతిని బుధవారం నిర్వహించారు. బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగయ్య సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పగడాల సైదులు, పిట్ట నరేష్, భీమనపల్లి శేఖర్, పిట్టల కృష్ణ, మాల్గ యాదయ్య, దొడ్డి రవి పాల్గొన్నారు.

మర్రిగూడ : చదువుల తల్లి సావిత్రీబాయి జయంతి వేడుకలను బుధవారం మండలంలోని ఖుదాభక్షీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ సమాజంలో మహిళల చదువు కోసం ఉద్యమం చేసిన గొప్ప నాయకురాలు సావిత్రీబాయి అని కొనియాడారు. కార్యక్రమంలో ఇస్కిల మహేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మునుగోడు : సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నాంపల్లి : సావిత్రీబాయిపూలే 187వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో అనేక పాఠశాలలు స్థాపించి విద్యనందించిన గొప్ప వ్యక్తి సావిత్రీబాయి అని కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని నేడు దేశం చదువు బాట పట్టాల్సిన అవసరముందన్నారు. ఆమె జన్మదినోత్సవాన్ని జాతీయ ఉపాధ్యాయురాలు దినోత్సవంగా జరుపాలని కోరారు. అనంతరం పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులను సన్మానించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆకారపు పాండురంగం, కిన్నెర పాండు, కృష్ణయ్య, ఆకారం రామస్వామి, వెంకటయ్య, వెంకన్న, చిన్నరాములు, ఆనంద్, రఘువర్ధన్‌రెడ్డి, భాగ్యమ్మ, లక్ష్మి, నస్రీన్‌బేగం, శోభారాణి, నాంపల్లి చంద్రమౌళి, కోరె కిషన్‌రావు, వెంకటయ్య, గిరి, యాదగిరి పాల్గొన్నారు.


మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తున్న కళాకారుడు

మూఢ నమ్మకాలు వీడాలి : ఎస్‌ఐ

మునుగోడు : ప్రతి ఒక్కరూ మూఢ నమ్మకాలను వీడాలని ఎస్‌ఐ రాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాలో, జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు మూఢ నమ్మకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెంచుకొని శాస్త్రీయంగా ఆలోచించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లిదండ్రులకు, దేశానికి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఓ సంధ్యారాణి, హెడ్‌కానిస్టేబుల్ వెంకన్న, ప్రధానోపాధ్యాయులు రవీందర్, కానిస్టేబుల్ జానకీరాములు, ఉపాధ్యాయులు ఐతరాజు రేణుక, వసంతారెడ్డి పాల్గొన్నారు.


నాంపల్లి : ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


నాంపల్లి : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


మర్రిగూడ : నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

'ఎంపీటీసీ' నామినేషన్ల పరిశీలన

మునుగోడు : మండల పరిధిలోని కిష్టాపురం ఎంపీటీసీ ఉపఎన్నికలు ఈనెల 11న జరుగనున్నాయి. అందులో భాగంగానే టీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు అందజేసిన నామినేషన్లను బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్‌కుమార్ పరిశీలించారు. ఇందులో ఇప్పటి వరకు 33 పార్టీల బీ-ఫారాలు అందాయని, మిగతా నలుగురు ఇండిపెండెంట్లు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సీతాకుమారి, ఈఓఆర్డీ రాములు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాకిరణం కేసీఆర్

మర్రిగూడ : బడుగు, బలహీన వర్గాల ఆశాకిరణం సీఎం కేసీఆర్ అని జిల్లా టెలికం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు మరియు టీఆర్‌ఎస్ మండల ప్రధానకార్యదర్శి లపంగి నర్సింహ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థి నాయకుడికి పదవులు అప్పగిస్తున్నారన్నారు. 2001నుంచి విద్యార్థి నాయకుడిగా పని చేస్తున్న ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించడంపై సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో జెల్లా సైదులు, అందుగుల శ్రీనివాస్, లపంగి యాకుబ్, కిరణ్‌కుమార్, యాదగిరి, అనిల్,లపంగి భిక్షం, వెంకటయ్య, యాదయ్య, మంజుల ఉన్నారు.

8న సర్వసభ సమావేశం

మర్రిగూడ : ఈనెల 8న స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండలసర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.శేషుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల పూర్తి సమాచారంతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఎస్సీవర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

శాలిగౌరారం : ఎస్సీవర్గీకరణ బిల్లును శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీవర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని చెప్పి మోసం చేస్తుందని ఆరోపించారు. అనంతరం వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొడ సునీల్, కొప్పు అకిరణ్, ఎర్ర రాములు, బట్టు నర్సింహ, బట్ట సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

శాలిగౌరారం : మండల పరిధిలోని ఊట్కూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అన్నెబోయినగూడెం, మెట్టుగూడెం గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డీసీసీ ప్రధానకార్యదర్శి అన్నెబోయిన సుధాకర్ బుధవారం తెలిపారు. అధ్యక్షుడిగా యానాల వీరారెడ్డి, ఉపాధ్యక్షులుగా బుక్కరాజు యాదయ్య, కప్పల పరమేష్, ప్రధాన కార్యదర్శిగా మెట్టు లింగయ్య, కార్యదర్శిగా బీరప్ప, కోశాధికారిగా అన్నెబోయిన అంతయ్య ఎన్నికయ్యారు.

ఘనంగా అయ్యప్ప ఇరుముడి పూజలు

మర్రిగూడ : మర్రిగూడలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప మాలధారులు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు అయ్యప్పస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు బండి వెంకటయ్యగౌడ్, రావిరాల మనోహర్, వెంకటంపేట రమేష్ ఉన్నారు.

జిల్లా సహాయ కార్యదర్శిగా పాండు

మర్రిగూడ : జిల్లా ఫొటో మరియు వీడియోగ్రాఫర్స్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని మర్రిగూడ గ్రామానికి చెందిన పిట్టల పాండును నియమిస్తూ ఆసంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి వెంకన్న బుధవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో, వీడియో గ్రాఫర్స్ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.


పాండుకు నియామకపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు శ్రీమన్నారాయణ

ధీర వనిత సావిత్రీబాయి పూలే : ఎమ్మెల్యే


దేవరకొండ : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్


దేవరకొండ : నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


కొండమల్లేపల్లి : టీఎస్‌డబ్ల్యూ డీసీఓ రజినిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దేవరకొండ, నమస్తేతెలంగాణ: మహిళల అభ్యున్నతికి పాటుపడిన ధీర వనిత సావిత్రీబాయి పూలే అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే 187వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు చదువు ఎంత అవసరమో స్వాంతంత్ర్యానికి ముందే ఆమె గుర్తించి అందుకోసం కృషిచేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ, రైతు సమన్వయ సమితీ మండల కన్వీనర్ శిరందాసు కృష్ణయ్య, ప్రిన్సిపాల్ రాహత్ ఖానమ్, పొలిశెట్టి భిక్షపతి, సముద్రాల ధనంజయ్య, పగిడిమర్రి రఘురాములు, శాంసన్, టిఆర్‌ఎస్వీ నాయకులు వేముల రాజు, టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, పాల్గొన్నారు.

కొమ్మేపల్లిలో... దేవరకొండ మండలం కొమ్మేపల్లి మండల ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పొట్ట ముత్యాలు, సర్పంచి చింతపల్లి సుభాష్, ఉపాధ్యాయులు వనజ, అఖిల, హరిత హారం సభ్యులు సీతారామచారి పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో... ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కంబాలపల్లి వెంకటయ్య, బీసీ సంఘం నాయకులు ఉప్పల ఓంకారేశ్వర్, రాజేష్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాట్రావత్ రాజునాయక్, తరుణ్‌రాథోడ్, సాయికుమార్, గౌతమ్, ఎర్ర విజయ్‌కుమార్, అంకూరి వ వెంకటయ్య, చాట్లరవి, శ్రీనివాస్ ఉన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యలో... సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను స్థానిక ప్రజాభవన్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి వల్లమల్ల ఆంజనేయులు, పి.జగన్, టి.నగేష్, కె.హరీష్, విజయ్, సాయికుమార్, నూనె వెంకటయ్య, సాయిగణేశ్, అనూష, పావని, విజయలక్ష్మి, మాధవి, రేణుక, జ్యోతి, సృజన ఉన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకుల పాఠశాలలో బుధవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురుకుల పాఠశాల, కళాశాల డీసీఓ రజిని, కస్తూర్బా ఏఎస్ఓ సుమలత, మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, పోలే వెంకటయ్య, నాయకులు వై.రాజారావు, నల్లా నర్సింహ, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దేవకుమార్, గనిమళ్ల శ్రీరాములు, జార్జిరెడ్డి, జోజప్ప, క్రాంతి, కోటేష్, మోహన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమావత్ లక్ష్మణ్‌నాయక్ ఉన్నారు.

చింతపల్లి : సావిత్రీబాయిపూలే జయంతిని ముదిరాజ్ మహాసభ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు పూల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మొక్తాల శేఖర్, పెద్దయ్య, యాదయ్య, వెంకటయ్య, సైదులు, ధన్‌రాజ్ పాల్గొన్నారు.


భోజనం వడ్డిస్తున్న సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల కార్యదర్శి రాము

బధిర పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహడ్ గ్రామ పంచాయతీ జోగ్యాతండా సమీపంలోని సోలీడార్ తెలంగాణ బధిరుల పాఠశాలలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండలకార్యదర్శి వేరుకొండ రాము మాతృమూర్తి బక్కమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ దార్ల భాస్కర్, ఎస్ఎస్‌వై సభ్యులు నాగార్జున్‌రెడ్డి, ఆంజనేయులు, ఆది, రమేష్, బధిరుల పాఠశాల నిర్వాహకులు సురేష్‌కుమార్, చంద్రయ్య, అంజిరెడ్డి, వినోద్, దంజిలాల్, గోపి, సైదానాయక్, హర్షవర్ధన్, సుబ్బమ్మ, కల్పన, ఉన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి : శ్రీనివాస్‌గౌడ్


మాట్లాడుతున్న అఖిలభారత గౌడసంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్


మాల్ : డిండి నుంచి మాల్ వరకు ఈనెల 10నుంచి నిర్వహించే గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్రను జయవంతం చేయాలని అఖిల భారత గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని ఉమ్మాపురంలో పర్యటించి గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా కేశగోని రాములు, ఉపాధ్యక్షుడిగా అలువాల అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కేశగోని సత్తయ్య, సహాయ కార్యదర్శిగా సాదగోని సత్యనారాయణ, కోశాధికారిగా మాదగోని నారయ, కార్యవర్గ సభ్యులుగా నర్సింహ, ఎ.పెదరాజు, రాములు, మహేందర్, చిన్నరాము ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యాదయ్యగౌడ్, అనంతుల పెద్దజంగయ్యగౌడ్, అనంతుల మల్లేష్‌గౌడ్, మల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఉచితంగా ప్యూరీఫైడ్ వాటర్


ప్యూరీఫైడ్ వాటర్ సరఫరాను ప్రారంభిస్తున్న బిక్కునాయక్

నేరెడుగొమ్ము(చందంపేట) : సొసైటీ ఫర్ బెటర్ టుమారో సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కాచరాజుపల్లి గ్రామంలో ఉచితంగా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ప్యూరీఫైడ్ వాటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ వాంకునావత్ బిక్కునాయక్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొమ్ము మంగమ్మ, తిరుపతయ్య, సంస్థ అధ్యక్షుడు వాంకునావత్ గణేష్, ఉపాధ్యక్షులు రాంజి, నరేష్, పాపా, మంగ్తా, రవి, శంకర్ ఉన్నారు.

జిల్లా కార్యదర్శిగా లక్ష్మణ్‌సాగర్



మాల్ : జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా మాల్ గ్రామానికి చెందిన సందెపట్ల లక్ష్మణ్‌సాగర్ ఎన్నికయ్యారు. బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె. శ్రీమన్నారాయణ, నాయకుడు సిరిమల్లే వెంకన్న నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ, నమస్తేతెలంగాణ: తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర డైరీ, టెబుల్ క్యాలెండర్‌ను బుధవారం స్థానిక సామాజిక సేవాసదన్ భవనంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు టి నర్సింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి, సభ్యులు పి.వెంకట్‌రెడ్డి, వనం బుచ్చయ్య, పి.లింగయ్య, ఎండీ శంషుల్‌హాక్, ఐజాక్, బి.జగపతిరావు, ఎండీ యూసుఫ్‌షరీఫ్ ఉన్నారు.

సురేష్ మృతి బాధాకరం

చందంపేట : సురేష్ మృతి బాధాకరం అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన వెంచర్ల సురేష్ మిర్యాలగూడలో ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన మృత దేహాన్ని స్వగ్రామం చందంపేటకు తీసుకొచ్చారు. మృత దేహానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, ఉప సర్పంచ్ అనంతగిరి, కో-ఆప్షన్ నెంబర్ సాధిఖ్, కేతావత్ రవీందర్‌నాయక్, సురేష్ ఉన్నారు.

ఘనంగా 'అయ్యప్ప' ఇరుముడి


డిండి : పూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు


చింతపల్లి : శబరికి బయల్దేరి వెళ్తున్న మాలధారులు

డిండి : మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి మాలధారుల ఇరుముడి కార్యక్రమం జరిగింది. గురుస్వాములు విష్ణు, శ్రీపతిరావు, మల్లేష్ ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారులు శబరిమలకు తరలివెళ్లారు. కార్యక్రమంలో మాలధారులు కృష్ణ, కేశవులు, కొ్ట్రమధు, రమేష్, శ్రీనివాసాచారి, సలయ్య, రాంబాబు, దుర్గాప్రసాద్, వెంకటయ్య, రామస్వామి, ప్రభాకర్, జైపాల్, శేఖర్, సాయి, దేవేందర్ పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయంలో బుధవారం ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు నియమ నిష్టలతో పూజలు చేసి 41 రోజులు దీక్ష పూర్తి చేసుకొని శబరిమలకు బయల్దేరారు. ఆలయం అంతా అయ్యప్పనామస్మరణతో మారుమ్రోగింది.

నేడు సాయి నాథుడికి అభిషేకం

చింతపల్లి : మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయంలో సాయినాథుడి మహాసమాధి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం108కిలోల దానిమ్మఫలాలతో సాయినాథుడిని అభిషేకించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అభిషేకంలో భక్తులు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

దేవరకొండ, నమస్తేతెలంగాణ: ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరు తూ దేవరకొండ మండలం కాచారం గ్రామస్తులు జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాందాస్, శ్రీనయ్య, యాదయ్య, బాలయ్య, మాదారు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలి

కొండమల్లేపల్లి : పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు వస్కుల వెంకటేష్, అధికార ప్రతినిధి ఆదిరాల రమేష్‌అందుగుల వెంకటేష్, శ్రీను, ఎల్లయ్య, శ్రీకాంత్, రవి, మహేందర్, జా నయ్య, లక్ష్మయ్య, కోటయ్య, సాయిలు, శివ ఉన్నారు.

మట్టిని తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి : క్రైస్తవ సంఘం నాయకులు

కొండమల్లేపల్లి : క్రైస్తవుల స్మశాన వాటిక కోసం ప్రభుత్వం కేటాయించిన సర్వే నెంబర్ 123 స్థలంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా గుంతలు తీసి వెంచర్లకు మట్టిని తరలించారని వారిపై చర్యలు తీసుకోవాలని క్రైస్తవ సంఘం నాయకులు కోరారు. బుధవారం శ్మశాన వాటిక కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. మట్టిని తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్రకుమార్, తహసీల్దార్ కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు జి.దేవకుమార్, ఇమాన్యుయెల్, వంశీ, పిలిఫ్, జక్కలయ్య, రవికుమార్ ఉన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

దేవరకొండ, నమస్తేతెలంగాణ: టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీలను బుధవారం ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ మాతృనాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల,అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీను, గంటెల వెంకట్, పి.రాములు, భార్గవి, గోవర్దన్‌రావు, కేతావత్ లక్ష్మణ్‌నాయక్, పూర్య, కిషన్‌లాల్, పెద్దులు, వెంకటయ్య, లాజర్ ఉన్నారు.

అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

మాల్: చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామ శివారులో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ గొడకొండ్ల గ్రామశాఖ కార్యదర్శి పల్లపు లక్ష్మయ్య తెలిపారు. గతంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన విచార జరుపలేదని ఆరోపించారు. సరిహద్దురాళ్లను మార్చారని కోరారు. ఇప్పటికైనా అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని లేకుంటే మండల కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

మిర్యాలగూడ

ntnews.com ntnalgonda.com

విద్యుదీకరణ పనులను వేగవంతం చేయాలి

- కౌన్సిలర్ల సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు
- విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచన

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలో రూ. 15 కోట్లతో చేపడుతున్న విద్యుదీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే భాస్కర్‌రావు కాంట్రాక్టర్లకు సూచించారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అన్ని వార్డుల కౌన్సిలర్లతో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రత్యేక నిధుల ద్వారా రెండు సబ్‌స్టేషన్లు, వివిధ కూడళ్లలో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు అవసరమైన చోట అదనపు విద్యుత్తు స్తంభాలు వేయనున్నట్లు తెలిపారు. పనులు సకాలంలో పూర్తియ్యేలా వార్డుల కౌన్సిలర్లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పట్టణంలో విద్యుత్ సమస్యలను అరికట్టేందుకు విద్యుత్ అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మిభార్గవ్, వైస్ చైర్మన్ మగ్దూం పాష, కమిషనర్ సత్యబాబు, కౌన్సిలర్లు భార్గవ్, నూకల కవితవేణుగోపాల్‌రెడ్డి, మాజీద్, అమృతం దుర్గాసత్యం, టీఆర్‌ఎస్ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, చిలుకూరి బాలు, ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు


మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం..

మిర్యాలగూడ రూరల్ : సాగర్ ఎడమ కాల్వలో గల్లంతై మృతి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి అనాస్, అదే విధంగా రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన సురేష్ మృతదేహాలను బుధవారం స్థానిక ఏరియా దవాఖానకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు దవాఖానకు చేరుకుని ఘటనలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ నాయకులు కుర్ర విష్ణు, శ్రీనివాస్ తదితరులున్నారు.

15నుంచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో అమ్మ హస్పిటల్స్ చాంపియన్ ట్రోఫీ రాష్ట్రస్థాయి టీ-20 క్రికెట్ పోటీలను ఈ నెల 15 నుంచి ప్రారంభిస్తున్నట్లు హస్పిటల్స్ చైర్మన్ ఎంఎం ఖాన్ తెలిపారు. బుధవారం పట్టణంలో క్రికెట్ పోటీల ప్రచార కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ.60 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30 వేలతోపాటు మాన్ ఆఫ్ ది సీరిస్‌గా నిలిచినవారికి రూ.10 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 12లోపు నిర్వాహకుల వద్ద తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7893134951, 98855859251లకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు అతీఫ్, మహ్మద్ జాని, మహ్మద్ గౌస్, సాయికిరణ్‌లున్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

సావిత్రీబాయి ఆశయసాధనకు కృషి చేయాలి

- ఘనంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు

మిర్యాలగూడ అర్బన్ : సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, సామాజిక తెలంగాణ (బీసీ) ఐక్య కూటమి, బీసీ విద్యార్థి సంఘం, దళిత సంఘాల ఐక్య వేదికల ఆధ్వర్యంలో పట్టణంలో వేర్వేరుగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ఆమె చిత్రపటానికి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మహిళాభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయురాలు సావిత్రీబాయి అని కొనియాడారు. విద్యార్థినులు ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సావిత్రిబాయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వస్కుల మట్టయ్య, డబ్బికార్ మల్లేష్, డా॥రాజు, కాంతయ్య, అంజి, మల్లయ్య, ఏడుకొండలు, భరత్, కాశి, కిరణ్, జాజుల లింగయ్య గౌడ్, బంటు వెంకటేశ్వర్లు, రామకృష్ణగౌడ్, ఉషారాణి, శ్రీనివాస్, సురేష్, నాగరాజు, లింగంపల్లి చిరంజీవి, కోల సైదులు, బంటు సైదులు, స్కైలాబ్ నాయక్, శంకర్‌నాయక్, జయరాజ్, ఉపేందర్, యల్లమ్మ, గిరి, పోగుల సైదులుగౌడ్, వెంకన్నగౌడ్, రామకృష్ణ, శివరామకృష్ణ, శ్రీను, రాజేందర్, సైదులు, నర్సింహ పాల్గొన్నారు.


మిర్యాలగూడ అర్బన్ : నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు


దామరచర్ల : సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు

దామరచర్ల : మండల పరిధిలోని వాడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ వికాస సమితి మండలాధ్యక్షుడు గుడిపాటి కోటయ్య, ఉపాధ్యాయులు గురులక్ష్మి, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, నాగలత, సునీత, నాగలక్ష్మి, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో టీమాస్ , ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో రెమిడాల పరశురాములు, క్రాంతి, వెంకటయ్య, దివ్య, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ అర్బన్ : నివాళులర్పిస్తున్న సామాజిక తెలంగాణ బీసీ ఐక్య కూటమి నాయకులు


వేములపల్లి : నివాళులర్పిస్తున్న టీమాస్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

ఎరువుల కొనుగోలుకు ఆధార్ తప్పని సరి

- ఏఓ సైదానాయక్

దామరచర్ల : ఎరువుల కొనుగోలు చేసేందుకు రైతులు ఆధార్‌ను కార్డును విధిగా డీలర్ల వద్దకు తీసుకెళ్లాలని ఏఓ సైదానాయక్ కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఎరువుల విక్రయ విధానంపై బుధవారం మండల కేంద్రంలోని ఎరువుల డీలర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల విక్రయాలలో మోసాలను అరికట్టేందుకు డీబీటీ విధానం ఉపయోపడుతుందన్నారు. ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు ఈ విధానం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. రైతులకు ఆధార్ లేకుండా ఎరువులను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.


ఆధార్ నమోదు వివరాలను డీలర్లకు వివరిస్తున్న ఏఓ సైదానాయక్

'క్రైస్తవ ప్రార్థనను జయప్రదం చేయాలి'

మిర్యాలగూడ టౌన్ : సికింద్రాబాద్‌లోని పేరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 5న క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రైస్తవ ప్రార్థనకు క్రైస్తవులంతా హాజరై జయప్రదం చేయాలని ఉమ్మడి జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేకల భద్రాద్రి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు గ్రౌండ్స్‌లో ప్రార్థన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. దేశం సుభిక్షంగా ఉండాలనే ప్రార్థన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా చైర్మన్ మర్రి రాజు, పోకల అశోక్, ప్రవీన్, హన్యానాయక్, జనార్దన్, వంశీ, కిష్టయ్య, జోసెఫ్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రేకల భద్రాద్రి తదితరులు

'ఫించన్లు సకాలంలో పంపిణీ చేయాలి'

మిర్యాలగూడ అర్బన్ : పింఛన్లను సకాలంలో పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణంలోని నల్లగొండ రోడ్డులో లబ్ధిదారులు ధర్నా చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ బంగారుగడ్డ పోస్టాఫీసులో పింఛన్ ఇచ్చే అధికారి అనారోగ్యం ఉండటంతో బాధ్యతులు తీసుకున్న ఇతర అధికారులు ఇష్టానుసారంగా పింఛన్లు పంపిణీ చేస్తూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి లబ్ధిదారులకు సకాలంలో పింఛన్ అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో మహ్మద్‌బిన్ సయ్యద్, జానమ్మ, పుల్లమ్మ, అనసూర్య, సైదమ్మ, సత్యనారాయణ, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంపై విజిలెన్స్

- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పరిశ్రమల విభాగాల్లో తనిఖీ
- అర్హులు, పథకాలు మంజూరైన వారి జాబితా సేకరణ
- నిధుల వినియోగంపై అభియోగాలున్న శాఖలపై నజర్
- ప్రతీ అర్హుడు లబ్ధి పొందాలన్నదే ఆలోచనగా చర్యలు..

నీలగిరి: తెలంగాణ ఏర్పాటయ్యాక అధికారం చేపట్టిన టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. ప్రభుత్వం పేదల కోసం కేటాయిస్తున్న ప్రతి పైసా వారికే అందేలా చర్యలు చేపట్టింది. పథకాలు పక్కదారి పడితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేయడంతో పాటు ఇప్పటి వరకు అమలైన పథకాలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఇందులో భాగంగా జిల్లాలో అర్హుల జాబితా ప్రకారం మంజూరైన పథకాలను పరిశీలించడంతో పాటు ఆయా పథకాలపై సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నారు. ఇప్పటికే జడ్పీ, మున్సిపాలిటీలో పలు పథకాలకు సంబంధించిన జాబితాలను విజిలెన్స్ బృందం సేకరించినట్లు సమాచారం. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్లతో పాటు పరిశ్రమల శాఖల ద్వారా వినియోగించిన నిధుల వివరాలపై కూపీ లాగుతున్నారు. వసతి గృహాల పని తీరుపై కూడా విచారణ సాగుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వారి విషయమై విచారణ నిర్వహించనున్నట్లు సమాచారం.

సంక్షేమంపై ప్రత్యేక నజర్

ఏడేళ్ల కాలం నుంచి సంక్షేమ శాఖల నుంచి లబ్ధిదారులకు అందించిన రుణాలపై రాష్ట్ర ప్రభుత్వం నిఘా పెట్టింది. బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ విభాగాల నుంచి నిరుద్యోగులకు రుణాల మంజూరు.. వాటి వినియోగం తదితర అంశాలపై దర్యాప్తు నిర్వహిస్తున్నారు. సంక్షేమ శాఖల నుంచి లక్షల రూపాయల రుణాలు తీసుకుని వాటికి అందించే సబ్సిడీని మాత్రమే వినియోగించుకున్నారనే, ఒక్కో కుటుంబంలో రెండుసార్లు రుణాలు ఇచ్చారనే అభియోగాలపై పూర్తిస్థాయిలో విచారణ సాగనుంది. అందులో భాగంగా ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు బ్యాంకుల నుంచి లబ్ధిదారుల జాబితాలను ఇప్పటికే విజిలెన్స్ అధికారులు సేకరించినట్లు సమాచారం. వాటి ఆధారంగా సంక్షేమ శాఖల నుంచి తీసుకున్న రుణాలు ఏయే వ్యాపారాలకు ఇచ్చారు, ప్రస్తుతం వాటి స్థితిగతులపై కూపీలాగే పనిలో పడ్డారు. 2010 నుంచి 2014 వరకు చాలా మేరకు అనర్హులకు రుణాలిచ్చారనే ఆరోపణలున్న నేపథ్యంలో ఈ విచారణలో పలు అంశాలు వెలుగులోకి రానున్నాయి. పేద ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువత సొంతంగా ఉపాధి పొందేందుకు పరిశ్రమల శాఖ నుంచి వారికిచ్చే వాహనాల రుణాల్లో చాలా మేరకు అనుమానాలు వ్యక్తం కావడంతో ఆయా విషయాలపై కూడా విజిలెన్స్ విచారణ చేపట్టింది. కొంత మంది అధికారులు బినామీ పేర్లతో ఇండస్ట్రియల్ విభాగం నుంచి వాహనాలు తీసుకున్నారనే అభియోగాలు కూడా ఉన్నాయి.

వసతి గృహాలపై శ్రద్ధ

ప్రభుత్వ వసతి గృహాల్లో కూడా విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. గతంలో జిల్లాలోని వసతి గృహాల్లో తనిఖీలు చేపట్టిన సందర్భాల్లో అనేక అక్రమాలు వెలుగు చూసిన విషయం విదితమే. కొంత మంది వార్డెన్లు కేర్ టేకర్లుగా ఉండి విధులను నిర్లక్ష్యం చేయడం, సంఘాల్లో తిరగడం వంటి విషయమై ఉన్నతాధికారులకు వారిపై ఫిర్యాదులు అందాయి. హాస్టళ్ల నిర్వహణపై పలు విద్యార్థి సంఘాల నుంచి కూడా ఫిర్యాదులున్నాయి. దీంతో వాటిపై విజిలెన్స్ విచారణ చేపట్టనున్నట్లు తెలిసింది.

సంక్షేమంలో జిల్లా ఫస్ట్

రూ. 135 కోట్లతో 12300 గొర్రెలయూనిట్లను గొల్ల కుర్మలకు అందజేసి రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. రూ. 202.5కోట్లతో జిల్లాలోని మూడు మున్సిపాలిటీల్లో అమృత్ పథకంలో పనులు చేపట్టారు. రూ. 60 లక్షలతో దొండ, రూ. 3కోట్లతో నిమ్మ, రూ.15కోట్లతో బత్తాయి, రూ.70 లక్షలతో కొత్త రైతు బజార్ ఏర్పాటు చేశారు. జిల్లాలో 4776 మందికి కేసీఆర్ కిట్లు ఇచ్చారు. రూ. 451 కోట్లతో 1176 చెరువుల్లో మిషన్ కాకతీయ పనులు చేపట్టారు. 226 గుడుంబా తయారీ కుటుంబాలకు రెండు లక్షల చొప్పున ఆర్థిక సాయం. జిల్లా పరిషత్ నుంచి 335కోట్ల రూపాయలతో 1803 అభివృద్ధి కార్యక్రమాలు. షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలకు సంబంధించి 6746 మందికి రూ. 44.17 కోట్లు అందజేత. జిల్లాలో 211 చెరువుల్లో రూ. 3.17కోట్లతో చేప పిల్లలను వేశారు. టీఎస్ఐపాస్ ద్వారా సుమారు రూ. 26 కోట్లతో 65 పరిశ్రమలను ఏర్పాటు చేసి 5403 మందికి ఉపాధి కల్పించారు. గ్రామీణాభివృద్ధి పథకం ద్వారా రూ. 130కోట్లతో ఉపాధి పనులు, రూ.41 కోట్లతో సీసీ రోడ్డు పనులు, రూ.7 కోట్లతో 53 గ్రామ పంచాయతీ భవనాల పనులు చేపట్టారు.

ఇప్పటికే నివేదికలు అందజేశాం



జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను విజిలెన్స్ అధికారులు అడిగారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కొద్ది రోజుల క్రితమే ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలకు సంబంధించిన వివరాలు అందజేశాము. ఆయా విభాగాల్లో విజిలెన్స్ అధికారులు విచారణ చేసేందుకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తాం. మాకు తెలియకుండా వారే నేరుగా విచారణ చేసుకుంటామని చెప్పారు.

-పి.నరోత్తమ్‌రెడ్డి,
జిల్లా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారి



జేసీని వివరాలు అడుగుతున్న రీజనల్ పాస్‌పోర్టు అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి

జిల్లాకు పాస్‌పోర్టు కార్యాలయం కేటాయింపు

- పరిశీలించిన రీజనల్ పాస్‌పోర్టు ఆఫీసర్ విష్ణువర్ధన్

నల్లగొండ, నమస్తే తెలంగాణ: జిల్లా కేంద్రంలో కొంత కాలంగా జాప్యం జరుగుతున్న పాస్‌పోర్టు కేంద్రానికి ఎట్టకేలకు కార్యాలయం కేటాయించబడింది. స్థానిక మున్సిపాలిటీ సమీపంలో ఉన్న మెప్మా పాత భవనాన్ని కేటాయించాలని ఇవ్వాలని నిర్ణయించారు. కౌన్సిలింగ్ సమావేశంలోనూ అంగీకారం తెలుపడంతో పాస్‌పోర్టు కార్యాలయానికి కేటాయిస్తూ మున్సిపల్‌యంత్రాంగం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో పాస్‌పోర్టు రీజనల్ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి బుధవారం జేసీ నారాయణరెడ్డితో కలిసి భవనాన్ని పరిశీలించారు. సాధ్యమైనంత త్వరలో ఈ భవనంలో వసతులు కల్పించి కార్యాలయాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఆర్డీఓ వెంకటాచారి, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఏఎమ్మార్పీ నీటి విడుదల పెంపు

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని ఏఎమ్మార్పీ నుంచి ప్రధాన కాల్వకు నీటి విడుదల గత రెండ్రోజుల నుంచి పెంచారు. గతంలో 1031 క్యూసెక్కులు వెళ్తుండగా ప్రస్తుతం 1231 క్యూసెక్కులకు పెంచారు. ప్రస్తుతం నాలుగు మోటార్ల ద్వారా 2200 క్యూసెక్కులు విడుదల కాగా జంటనగరాలకు 525 క్యూసెక్కులు, ప్రధాన కాల్వకు 1231తో పాటు ఎగువన ఉన్న 5,7,8,9 డిస్ట్రిబ్యూటరీలకు నీటి విడుదల కొనసాగుతుంది. ప్రస్తుతం విడుదల చేసే నీటి ఆయకట్టుకు కాకుండా కేవలం ఆరుతడి పంటలకే వినియోగించుకోవాలని ఈఈ కరుణాకర్ తెలిపారు.

శివన్నగూడ,వట్టిపల్లిలో ఎన్ఆర్ఐ బృందం పర్యటన

- ఫ్లోరోసిస్ బాధితులకు పరామర్శ
- వివరాల సేకరణ



తిరుపతమ్మను వివరాలు అడుగుతున్న ఎన్ఆర్ఐలు

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడ, వట్టిపల్లి గ్రామాల్లో ఎన్ఆర్ఐ బృందం ఫ్లోరోసిస్ బాధితులను బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ బృందం సభ్యులు జలగం సుధీర్, కిరణ్‌కుమార్, సురేష్ మాట్లాడుతూ తెలుగు మహాసభలకు వచ్చిన తమకు ప్రగతి భవనంలో రాష్ట్ర ప్రభుత్వం సత్కరించిందన్నారు. దీంతో పాటు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పనులను వీక్షించి పలు సూచనలు చేయాలని మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, తుమ్మల నాగేశ్వర్‌రావు కోరడంతో ఈ ప్రాంతాన్ని సందర్శించామన్నారు. మిషన్‌కాకతీయతో చెరువులను పునరుద్ధరించగా ఎలాంటి ఫలితాలు వచ్చాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. సాగు చేస్తున్న పంటలు, వినియోగిస్తున్న నీటివివరాలు సేకరించారు. శివన్నగూడ, వట్టిపల్లి గ్రామానికి చెందిన ఫ్లోరోసిస్ బాధితులు అంశల స్వామి, పొనగంటి తిరుపతమ్మను పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, ఫ్లోరైడ్ నాలెడ్జ్ నెట్‌వర్క్ నల్లగొండ కో-ఆర్డినేటర్ సర్వురు ప్రసాద్ ఉన్నారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

- కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నల్లగొండ విద్యావిభాగం : పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్సెస్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎంలకు, కేజీబీవీ ఎస్ఓలకు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతేడాది పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 5వ స్థానం దక్కిందని, ఈ విద్యా సంవత్సరం జిల్లాను మెరుగైన స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. హెచ్ఎంలు నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటారని, ఉపాధ్యాయుల కోఆర్డినేషన్‌తో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంతో పాటు ఉత్తీర్ణత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అదనపు తరగతులు జరుగుతున్నందున వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. క్వాంటిటీ గాకుండా క్వాలిటీ రిజల్ట్‌ను అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యా శాఖ యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తూ ఎప్పటికప్పుడు స్లిప్ టెస్టులను నిర్వహించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారు ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆ పాఠశాలల్లో మౌలిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. డీఈఓ జైనీ చైతన్య మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందించామన్నారు. వాటిని ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. అనంతరం కస్తూర్బా బాలికలకు కాస్మోటిక్ కిట్లను అందజేశారు. సమావేశంలో ఏడీ శాస్త్రీ, డీసీఈబీ సెక్రటరీ పున్న రవీందర్, నోడల్ ఆఫీసర్ అంజిరెడ్డి, బాలాజీనాయక్, ఏఎంఓ శ్రీనివాస్ గౌడ్, జీసీడీఓ అరుణశ్రీ, సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ సుచరిత, హెచ్ఎంలు, విద్యా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

నేటి నుంచి లతీఫ్‌ఉల్లాషా ఖాద్రి ఉర్సు

- ముస్తాబైన దర్గా
- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

నల్లగొండ కల్చరల్: నల్లగొండలోని క్లాక్‌టవర్ సమీపంలో ఉన్న హజ్రత్ సయ్యద్‌షా లతీఫ్‌సాబ్ గుట్ట (దర్గా) ఉర్సు ఉత్సవాలు ఈ నెల 4 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు 15 రోజుల పాటు వైభవంగా నిర్వహించడానికి ఉర్సు కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రతి ఏటా హిందూముస్లింలు కలిసి ఈ ఉత్సవాలను నిర్వహించుకోవడం ఆనవాయితీ. జిల్లా నుంచే గాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు హాజరు కానున్నారు. తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన దర్గాలో ఇది అతి పవిత్రమైంది.



డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

నల్లగొండక్రైం : నేటి నుంచి జరిగే లతీఫ్‌ల్లా ఖాద్రి ఉర్సుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వీవీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం గుట్ట వద్దకు సందర్శించి అక్కడి పరిస్థితులను గమనించి మాట్లాడారు. ఉర్సు వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించడంతో పాటు వాహన తనిఖీలు, పెట్రోలింగ్ పికెట్స్, మఫ్టీ టీమ్స్ తిరుగడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. డ్రోన్ కెమెరాలతో ఎప్పటికప్పుడు ఉర్సు సమీపంలో పర్యవేక్షణలో ఉంటుందన్నారు.



మాట్లాడుతున్న శిక్షకుడు డాక్టర్ ప్రగతికుమార్

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

నల్లగొండ, నమస్తే తెలంగాణ: స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బుధవారం పల్స్ పోలియోపై శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ వైద్యులకు, ప్రోగ్రాం అధికారులకు, సూపర్‌వైజర్లకు, మెడికల్ ఆఫీసర్లకు డాక్టర్ ప్రగతికుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ భానుప్రసాద్‌నాయక్ మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సన్నాహక కార్యక్రమం ఏర్పాటు చేసి బూత్ స్థాయిలో ఆశ కార్యకర్తలకు శిక్షణ నివ్వాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్పీవీం ప్రొ॥ డీవీకే నాగరాజు, డీఐఓ బాల నరేంద్ర, డీఎంఓ దుర్గయ్య, వెంకన్న పాల్గొన్నారు.

బాధ్యతగా పని చేస్తే సమాజంలో గుర్తింపు : ఎస్పీ

నల్లగొండక్రైం: పదోన్నతులతో పాటు బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తే గుర్తింపు లభిస్తుందని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. కార్యాలయంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న ఎస్ఐలకు సీఐలుగా ఉద్యోగోన్నతి రావడంతో వారికి ఆయన బుధవారం బ్యాడ్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయన్నారు. ప్రజలకు నిరంతరం రక్షణ కల్పించాలని సూచించారు.



సీఐలుగా ఉద్యోగోన్నతి పొందిన వారితో ఎస్పీ శ్రీనివాసరావు





పిల్లలూ.. కళ్లు జాగ్రత్త!



- సెల్‌ఫోన్లు, టీవీలతో ముప్పు
- అవసరమైనంత వెలుగు లేక కంటిపై ఒత్తిడి
- దుమ్మూధూళితోనూ ప్రభావం
- పోషకాహార లోపంతోనూ సమస్యలు
- దృష్టిలోపంతోపాటు అలర్జీలు
- ఐదారేళ్ల వయసు నుంచే భూతద్దాలు
- జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్య నిపుణులు

'సర్వేంద్రియానాం.. నయనం ప్రధానం..' కానీ, నేడు ఆ నయనానికి ప్రమాదం పొంచి ఉన్నది. సెల్‌ఫోన్లు, టీవీలతో అందరిలోనూ దృష్టిలోపం తీవ్రమవుతున్నది. ముఖ్యంగా చిన్నారులపై తీవ్ర ప్రభావం కనిపిస్తున్నది. దీనికితోడు ఎలక్ట్రికల్ వెలుతురూ దెబ్బ తీస్తున్నది. ఒకనాడు తాతయ్య, అమ్మమ్మలకు కనిపించిన భూతద్దాలు ఇప్పుడు ఐదారేళ్ల వయస్సు పిల్లలు పెట్టుకోవడం మామూలే అయ్యింది.

– నీలగిరి



రాష్ట్రంలో సుమారు 48శాతం ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు పలు సర్వేల్లో వెల్లడైంది. ఇందులో 30శాతం వరకు పదిహేనేళ్ల వయస్సు వారేనని వెలుగులోకి వచ్చింది. సమాజంలో పెరుగుతున్న చదువు ఒత్తిడి, వెలుతురుకు దూరమవడం, వాతవరణంలో పెరిగిపోతున్న కాలుష్యం కూడా కంటి చూపు దెబ్బతినేందుకు కారణమవుతున్నట్లు తెలుస్తున్నది. ఇటీవలి కాలంలో వీడియోగేమ్స్, రైమ్స్, కార్టూన్ చానెళ్లకు పిల్లలు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. స్మార్ట్‌ఫోన్లు, టీవీలతోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. దీంతో మానసిక రుగ్మతలతో పాటు కళ్లకు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటున్నారు. స్కూళ్లకు వెళ్లాల్సిన సమయంలో దవాఖానల చుట్టూ తిరిగేవారు ఎక్కువగానే కనిపిస్తున్నారు. తెలంగాణ పాఠశాలల్లో పిల్లలలో హ్రస్వదృష్టి, దీర్ఘదృష్టి క్రమేపీ పెరుగుతున్నట్లుగా సర్వేల్లో వెల్లడిస్తున్నారు. ఎక్కువగా చిన్నారుల్లో దూరపు చూపు సమస్య ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇంకా దుమ్మూధూళి వల్ల కళ్లల్లో అలర్జీ పెరిగిపోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



సహజ వెలుతురు ముఖ్యం..

కళ్లకు అవసరమైనంత సహజ వెలుతురులో ఉండడం ఎంతో అవసరం. కానీ, ఇటీవలి కాలంలో పెరుగుతున్న సౌకర్యాలతో పొద్దంతా కూడా కరెంట్ వెలుగుల్లోనే గడపాల్సి వస్తున్నది. ఒక్కోసారి మసక వెలుతురులోనూ ఉండాల్సి వస్తున్నది. ఇలాంటి కారణాల వల్ల కళ్లపై భారం పడుతున్నది. ఎక్కువ శాతం కృత్రిమ వెలుతురులో ఉండి ఒక్కసారి సహజ వెలుగులోకి రావడం వల్ల కూడా కొంతవరకు ఒత్తిడి పెరుగుతుంది. దీని వల్ల కూడా చిన్నారులు కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా లైట్ల వెలుగుల్లో ఫోన్లు ఆడడం, టీవీలు చూడడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు.

ప్రభావం చూపుతున్న ఫోన్లు.. టీవీలు..

నిజానికి ట్రాయ్ నిబంధనల ప్రకారం 18 ఏళ్లలోపు పిల్లలు సెల్‌ఫోన్ వాడకూడదన్న నిబంధన ఉన్నది. వీటి వినియోగం వల్ల పిల్లల్లో ఆలోచనా శక్తి క్రమేపీ మొద్దుబారే ప్రమాదమున్నది. ముఖ్యంగా సెల్‌ఫోన్ల నుంచి వచ్చే రేడియోధార్మిక కిరణాలు సున్నితమైన మెదుడు కణజాలాన్ని నాశనం చేస్తాయి. ఇది చిన్నపిల్లలో మరీ ఎక్కువగా ఉంటుంది. నిమిషానికి 12 నుంచి 14సార్లు కనురెప్పలు మూయాలి. కానీ, అలా చేయకుండా అదే పనిగా సెల్‌ఫోన్ చూస్తే కార్నియా దెబ్బతింటుంది. కళ్లలో డ్రైనెస్(పొడిబారి) ఏర్పడి తీవ్ర ఒత్తిడి పడుతుంది. దీంతో చూపు తగ్గే ముప్పు ఉంటుంది. అయితే చాలామంది తల్లిదండ్రులు పిల్లలు మారాం చేస్తున్నారనో.. లేదా గొప్పలు చెప్పుకోవడానికో సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు ఇస్తున్నారు. లేదంటే టీవీల ముందు గంటలకొద్దీ అతుక్కుపోతున్నారు. దీని వల్ల చిన్నవయసులోనే కళ్లతో పాటు మానసిక ఎదుగుదల సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఐదారేళ్ల వయసు నుంచే భూతద్దాలు పెట్టుకుని తిరుగుతున్నారు.

పెరుగుతున్న అలర్జీ సమస్యలు..

ప్రస్తుతం రోజురోజుకూ కాలుష్యం పెరుగుతున్నది. పిల్లలు బయటి వాతావరణంలో ఆడడం కూడా ప్రమాదకరంగా మారుతున్నది. దుమ్మూధూళిలో ఆడడం, కళ్లను సక్రమంగా శుభ్రం చేసుకోకపోవడం వల్ల అలర్జీ సమస్యలు వస్తున్నవి. పిల్లలను బైక్‌పై బయటకు తీసుకెళ్లినప్పుడు ముందు కూర్చోబెట్టుకోవడం వల్ల కూడా చల్లని, కలుషిత గాలి తాకి కళ్లపై ప్రభావం పడుతున్నది.

పోషకాహార లోపం..


ఇటీవలి కాలంలో పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఇదే విషయాన్నే అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. పోషకాహారం సరిగ్గా అందకపోవడం వల్ల కూడా కంటి వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. చిన్నప్పటి నుంచే పోషకాహారం విషయంలో తల్లిదండ్రులు దృష్టిపెట్టాలనీ, ముఖ్యంగా కళ్లకు అవసరమైన 'ఏ' విటమిన్ దొరికే ఆకు కూరలు, ఇతర పండ్లను ఎక్కువగా అందించాలని సూచిస్తున్నారు.

ఆదిలోనే గుర్తిస్తే మేలు..

పిల్లలను ఎప్పుడూ ఓ కంట కనిపెడుతూ ఉండాలి. ఎక్కువ సమయం టీవీలకు అతుక్కుపోకుండా చూడాలి. టీవీలకు దగ్గరగా కాకుండా దూరంలో కూర్చోమని చెప్పాలి. పాఠశాలల్లో



బోర్డుపై రాసే అక్షరాలు సరిగ్గా కనిపిస్తున్నాయో? లేదో? అడిగి తెలుసుకోవాలి. సెల్‌ఫోన్లతో ఆడనీయద్దు. ముఖ్య ంగా రాత్రి వేళ ఫోన్ అసలే ముట్టనీయద్దు. తదేకంగా టీవీ, ఫోన్లు చూడడటం వల్ల కళ్లలో ఉండే నీటిపొరపై ఒత్తిడి పెరిగి కంటి వ్యాధులు వచ్చే ప్రమాదముంటుంది. వీలైనంత వరకు చిన్నారుల్లో దృష్టి లోపాలను ఆదిలోనే గుర్తించాలి. ఇలా చేయని పక్షంలోనే సమస్య ముదిరి ఆపరేషన్‌కు దారితీస్తుంది. ఒక్కోసారి చూపు కోల్పోయే ప్రమాదముంటుంది. ఇదే విషయాన్ని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. టీవీలకు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలని చిన్నారుల తల్లిదండ్రులను హెచ్చరిస్తున్నారు.





పోషకాహారం ఎంతో ముఖ్యం

పిల్లలకు చిన్నప్పటి నుంచే పోషకాహారాన్ని అందించడం ఎంతో ముఖ్యం. పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల్లో కంటి సంబంధిత వ్యాధులు ఎక్కువగా వచ్చే ప్రమాదముంది. పిల్లలు టీవీలు, సెల్‌ఫోన్లకు అలవాటు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పుస్తకాలను 40 సెం.మీ. దూరంలో ఉంచుకుని చదవడం మంచిది. ఏకదాటిగా చూడకుండా కంటి రెప్పలను ఆడించాలి. పిల్లలను ఎక్కువగా ఆరు బయట వాతావరణంలో ఆడుకోనివ్వాలి. ప్రాథమిక దశలో కంటి సమస్య గుర్తించాలి. ఏ మాత్రం అనుమానం వచ్చినా వైద్యుడిని సంప్రదించాలి.

–డా. ఏసీహెచ్ పుల్లారావు. ప్రముఖ కంటి వైద్యులు. నల్లగొండ



సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలి

బరువు తక్కువ ఉన్న పిల్లల్లో, ఎదుగుదల సరిగ్గా లేని పిల్లల్లో కంటి సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. దుమ్ము ధూళిలో తిరగడం వల్ల కళ్లపై భారం పడుతుంది. ఎక్కువగా ఏ విటమిన్ అందే ఆహారాన్ని అందించాలి. చదివేటప్పుడు మసక వెలుతురు గాకుండా మంచి వెలుతురులో చదువుకునేలా ఏర్పాటు చేయాలి.

–డా. హిందు, ప్రముఖ కంటి వైద్యులు

శిథిలావస్థలో 'నాగుల పహాడ్' ఆలయం

కాకతీయ సామంతులైన రేచర్ల వంశీయుల చరిత్రకు సాక్షంగా ఉన్న నాగులపహాడ్ ఆలయాలు శిథిలావస్థకు చేరాయి. గత పాలకులు వీటి గురించి పట్టించుకోక పోవడంతో దీని అద్భు త శిల్పసంపద ఆనవాళ్లు కోల్పోయింది. మూసీ నది ఒడ్డున నిర్మించిన త్రికుటేశ్వర, వీరభద్ర స్వామి ఆలయాలు. పూర్తిగా దెబ్బ తిన్నగా గ్రామస్తులు, పురావస్తు శాఖలు సంయుక్తంగా ఇటీవల ఇటీవల తిరిగి నిర్మించగా.. మరో ఆలయం మాత్రం పునరుద్ధరణకు నోచుకోలేదు.

– పెన్‌పహాడ్



పూర్తిగా శిథిలావస్థకు చేరిన వీరభద్ర స్వామి ఆలయం (నల్లగుడి)

రేచర్ల' వంశీయుల చరిత్రకు సాక్షం ఈ ఆలయం

గుప్తనిధుల కోసం గర్భ గుడిలో తవ్వకాలు

ఆక్రమణలో ఆలయ భూములు

పర్యాటక కేంద్రముగా తీర్చిదిద్దాలని భక్తులు వేడుకోలు

మూసీ నది ఒడ్డున, అమనగల్ కేంద్రంగా పరిపాలన సాగించిన కాకతీయ సామంతరాజు కాటిరెడ్డి నామిరెడ్డి క్రీ.శ 1256లో పెన్‌పహాడ్ మండల పరిధి లోని నారాయణగూడెం శివారులో నాగులపహాడ్ దేవాలయాన్ని నిర్మించాడు. అద్భుత శిల్పకళా నైపుణ్యంతో ఈ ప్రాంతంలో రెండు దేవాలయాలు నిర్మించారు. కాటిరెడ్డి నామిరెడ్డి, ఐతిరెడ్డిల తల్లి ఐతాంబికకు పుణ్యం చేకూర్చుకోవడానికి ఈ ఆలయాలు నిర్మించినట్లు త్రికుటేశ్వర ఆలయంలోని శాసనంలో లిఖించబడింది. ఐతేశ్వర, కాటేశ్వర, నామేశ్వర, పేర త్రిలింగాలను త్రికుటములతో ప్రతిష్టించబడి ఉన్నాయి. అందుకే ఈ ఆలయాన్ని త్రికుటేశ్వరాలయంగా పిలుస్తారు. ఆలయంలో గంగా, యమున , సరస్వతి, నంది విగ్రహాలతో పాటు మూడు వైపులా శివలింగాలు ప్రతిష్టించారు. ఆగ్నేయంగా గొర్రెపై అగ్నిదేవుడు, దక్షిణాన దున్నపోతుపై యముడు, నైరుతిన నిరుత్తి రాక్షసుడు, పడమరన మొసలిపై వర్ధుడు. వాయువ్యమున జింకపై వాయుదేవుడు, ఉత్తారాన మనిషిపై కుబేరుడు, ఈశాన్యానాన నందిపై ఈశాన్యుడు కొలువుతీరిన తీరు ఆకట్టుకుంటుంది. త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరులు శంబులు, త్రిశులాల చేతపట్టి నంది, హంస, గరుత్మంతులపై ఆశీనులై ఆశీస్సులు అందిస్తున్నట్లుగా విగ్రహాలు ఇక్కడి ప్రత్యేకత. ఆలయ స్తంభాలపై రామాయణం, మహాభారతం తెలిపే కథలకు సంబంధించిన చిత్రాల శిల్పాలు చెక్కబడి ఉన్నాయి. ఈ ఆలయాల్లో ఎక్కడ చూసినా కాకతీయల శిల్పకళ ఉట్టిపడుతుంది. ఈ రెండు ఆలయాల మధ్య కొంత ఖాళీ స్థలం ఉంది. ఆ స్థలంలో నిజాం నవాబులు చిన్న మసీదు నిర్మించినట్లు ఆనవాళ్లు కన్పిస్తున్నాయి.

శిథిలావస్థకు చేరిన ఆలయాలు

ఈ ప్రాంతంలో కాకతీయులైన రేచర్ల రెడ్డి రాజులు త్రికుటేశ్వర(తెల్లగుడి), వీరభద్రస్వామి(నల్లగుడి)లను తన తల్లిదండ్రుల పేర నిర్మించారు. గత పాలకులు ఈ ఆలయాలను పట్టించుకోక పోవడంతో శిథిలావస్థకు చేరాయి. వీరభద్రస్వామి (నల్లగుడి) గర్భగుడితో పాటు మిగతా ప్రాంతాల్లో కూడా గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం పెద్ద ఎత్తున తవ్వకాలు జరిపారు. పెద్దపెద్ద రాతి బండలు తొలగించడంతో శిలలు, కళాఖండాలు ధ్వంసమయ్యాయి.

ఆక్రమణలో ఆలయ భూములు.. గర్భ గుడి

నాగులపహాడ్ దేవాలయం పోషనార్థం కాకతీయ గణపతిమహారాజు పెద్ద ఎత్తున భూమిని కేటాయించారు. నాగులపాటి మూసీ నది ప్రక్కన 20 ఎకరాలు, తూర్పున చెరువు దగ్గర 8 ఎకరాలు, విశ్వనాథ సముద్రం వద్ద 16 ఎకరాలను, మరి కొన్ని ప్రాంతాల్లో 50 ఎకరాల భూమి ఆలయానికి కేటాయించినట్లు ఆలయ శాసనాల్లో ఉంది. కానీ సదరు భూములు అన్యాక్రాంతమయ్యాయి. గర్భగుడి పక్కన ఉన్న భూములతో పాటు, గర్భగుడి సైతం ఓ రైతు తన పేరున పట్టా చేయించుకున్నాడు. దీంతో ఆలయ దేవతామూర్తులకు దూప దీప నైవేద్యాలు కరువయ్యాయి.



గర్భగుడిలో గుప్తనిధుల కోసం తవ్వకాలు (ఫైల్)



పూడిపోయిన అత్యద్భుత శిల్పసంపద



వీరభద్రస్వామీ ఆలయం వెనుక భాగంలో భారీ శిలలపై చెక్కిన నిర్మాణం

త్రికుటేశ్వరాలయ నిర్మాణం

త్రికుటేశ్వర ఆలయం(తెల్లగుడి) పునరుద్ధరణకు పురావస్తు శాఖ రూ. 9.5 లక్షలు విడుదల చేయగా.. గ్రామస్తులు కూడా వితరణ చేయడం ద్వారా మొత్తం రూ. 10 లక్షలతో తిరిగి నిర్మించారు. త్రికుటేశ్వరాలయంలోని ఐతేశ్వర, కాటేశ్వర, నామేశ్వర, పేర త్రిలింగములతో ఉన్న గర్భగుడి పైభాగాన గోపురాలను, గర్భగుడికి ఎదురుగా భారీ రాతి ధ్వజస్తంభం, పక్కనే నవవిగ్రహాలను, ఆలయం చుట్టు ప్రహరీ నిర్మించారు. పక్కనే ఉన్న మరో ఆలయం వీరభద్రస్వామి(నల్లగుడి) పూర్తిగా శిథిలావస్థలో ఉండి జీవం కోల్పోయింది. ఆలయ గర్భగుడిలో ఉన్న వీరభద్రస్వామి, నటరాజ్, శివలింగాన్ని తొలగించి గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారు.

పర్యాటక ప్రాంతంగా గుర్తింపు

సమైక్య పాలకులు పట్టించుకోని ఈ ఆయాలు తెలంగాణ ఏర్పాటయ్యాక పునరుద్ధరణకు నోచుకుంటున్నాయి. రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నాగులపహాడ్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నారు. ఆలయాభివృద్ధికి సుమారు రూ.10కోట్లు ప్రకటించినట్లు తెలిసింది.

ఆలయాలకు పూర్వవైభవం తేవాలి




పురాతనమైన నాగుపహాడ్ దేవాలయాలకు ప్రభుత్వం పూర్వ వైభవం తేవాలి. ఈదేవాలయ ఆవరణలో ఉన్న శ్రీఆంజనేయ స్వామీకి నేను రోజు దూప దీప నైవేద్యాలు సమర్పిస్తాను. దేవాదాయ శాఖ జాబితాలో నాగులపహాడ్ దేవాలయం లేకున్నా నా సొంతంగానే శివపార్వతులకు దూప దీప నైవేద్యాలు అందిస్తా. కానీ పూర్తిగా శిథిలావస్థలో ఉన్న వీరభద్రునికి మాత్రం సాధ్యం కావడం లేదు. దీనిని కూడా పునరుద్ధరించాలి.

–ఇరువంటి యాదగిరి లక్ష్మీనరసింహ శాస్త్రి

చుక్కల రాతతో.. ఎందరికో జీవితం

- **అంధులకు అక్షర వెలుగుల ప్రదాత లూయి బ్రెయిల్**
- **రహస్య సైనిక భాషనే బ్రెయిలీ లిపిగా మార్చిన మహనీయుడు**
- **ఎందరికో విద్యనందిస్తున్న నల్లగొండలోని సూరదాస్ భవన్**



భానుపురి : తమకు కంటి చూపు లేక పోవడంతో చదువుకు దూరమవుతున్న ఎందరికో బ్రెయిలీ లిపి ద్వారా విద్యనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు లూయిస్ బ్రెయిల్. ఈయన కూడా అంధుడే అయినా విద్య నేర్చుకోవాలనే పట్టుదలతో రహస్య సైనిక భాషను లిపిగా మార్చి తన లాంటి వారికి విద్యాదానం చేశాడు. ఆయన కృషి ఫలితంగానే నేడు అంధులు కూడా విద్యలో రాణిస్తూ ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. నేడు ఆయన జన్మదినం సందర్భంగా ఈ కథనం.

కేరాఫ్ ప్యారీస్

లూయిస్ బ్రెయిల్ 1809 జనవరి 4న ప్యారిస్ దేశంలోని కౌపవ్రే లో జన్మించాడు. తన తండ్రి నడుపుతున్న గుర్రపు స్వారీకి అవసరమయ్యే పనిముట్ల తయారీ దుకాణంలో ఓ పరికరానికి రంధ్రాలు చేస్తుండగా చిన్న ఇనుప మేకు ఆయన కంటికి తగలడంతో చిన్న తనంలోనే కంటి చూపు కోల్పోయాడు. తాను చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగా లన్న ఆశ నెరవేరకుండా పోయింది. కానీ తాను ఎలాగైనా చదువుకొని ఉన్నత స్థానానికి చేరాలన్న పట్టుదలతో లిపిని తయారు చేయాలని సంకల్పించాడు.

రాసే స్క్రిప్ట్ కనిపెట్టాలనే ఆలోచనలో ఉన్న లూయిస్ తండ్రి పోత్సాహంతో రాయల్ ఇనిస్టి టూట్ ఆఫ్ బ్లైండ్ పాఠశాలలో చేరాడు.1821వ సంవత్సరంలో చార్లెస్ బార్బియర్ అనే సైనిక అధికారి లూయిస్ చదువుకుంటున్న పాఠశాలకొచ్చి సైనికులు వాడే రహస్య భాష(12 అక్షరాల బుడిపెలతో ఉన్నది.)అంధులు నేర్చుకుంటే బాగా ఉపయోగపడుతుందని అభిప్రాయ పడ్డాడు. కానీ ఆ భాష నచ్చని బ్రెయిలీ కొంతకాలం దానిపై అధ్యాయనం చేసి 12 చుక్కలను 6కు తగ్గించి కొన్ని అక్షరాలను తానే స్వయంగా కనిపెట్టాడు. 1838లో ఫ్రాన్స్ ప్రభుత్వం ఆ లిపిని అధికారికంగా గుర్తించి బ్రెయిలీ లిపిగా ప్రకటించింది.

సూరదాస్ ఎవరు...

నల్లగొండ జిల్లా కేంద్రంలోని గొల్ల గూడలో నెలకొల్పిన అంధుల పాఠశాలకు సూరదాస్ భవన్‌గా పేరు పెట్టారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సూరదాస్ ఓ అంధ ఆధ్యాత్మిక కవిగా, రచయితగా పేరుగాంచాడు. సూరదాస్ కృష్ణుడి జీవితంపై రచించిన పద్యాలు, భక్తిగీతాలు ఎంతో నేటికి కూడ ప్రాచుర్యం పొందాయి.

డ్వాబ్ గురించి..

జిల్లా కేంద్రంలో అంధుల ఆశాజ్యోతి పొనుగంటి చొక్కరావు అధ్వర్యంలో డెవలప్‌మెంట్ వెల్‌ఫేర్ అసోషియన్ ఆఫ్ బ్లైడ్ (డ్వాబ్) సంస్థను ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో అంధుల పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఇది తెలంగాణ ప్రాంతంలో అంధుల కోసం అంధులు నిర్వహిస్తున్న ఏకైక పాఠశాల. దీంతో పాటు తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల ఇదొక్కటే. ఇందులో 1996లో విధ్యార్థులకు వసతి గృహం ఏర్పాటు చేశారు. సుమారు 400 మంది కూర్చోగలిగే ఆడిటోరియం అందుబాటులో ఉంది. పాఠశాలలో బ్రెయిల్ సాఫ్ట్‌వేర్, టైప్‌రైటర్, ప్రింటర్, గ్రంథాలయం కూడా అందు బాటులో ఉంది. ఈ పాఠశాల విద్యార్థులు ప్రేమించు, రెబల్ సినిమాల్లో కూడా నటించి తమ ప్రతిభను కనబర్చారు. ఈ సంస్థకు ఆర్థిక సాయం చేయాలనుకున్న వారికి ఆదాయపన్ను మినహాయింపు.

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?

Current Affairs

Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



1) In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) The new Foreign Secretary of India is..?
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?
a. India b. Australia
c. Norway d. Bhutan

6) Name the country that has launched the world's largest human genome research project ?
a. Japan b. China
c. Bhutan d. India

7) Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?
a. 30th b. 31st c. 32nd d. 34th

8) Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?
a. 59th b. 60th c. 63rd d. 61st

9) Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?
a. Israel b. Iran
c. Italy d. India

10) The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?
a. 70th b. 71st c. 74th d. 78th

12) Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?
a. Bronze b. Silver



c. Gold d. None

14) Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?
a.77th b.78th c.79th d.80th

15) India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



23) The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?
a. China b. Japan
c. Myanmar d. India

25) Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) In which country, The world's tallest and longest glass floor bridge has been opened?
a. Japan b. Bangladesh
c. China d. India

30) India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే


బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ నమస్తే తెలంగాణ : ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా వివిధ అనారోగ్యాలతో బాధ పడుతున్న 18మందికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 4,47,500లను బుధవారం బాధితులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జానయ్య, టీఆర్‌ఎస్ నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, చౌగాని భిక్షం, కుందూరు కోటిరెడ్డి, అంజయ్య తదితరులున్నారు.

మొక్కల సంరక్షణపై ఓఎస్‌డీ అభినందన

చందంపేట : మండలంలోని గాగిళ్లాపురం గ్రామం పరిధిలోని ఇసుకబావి సమీపంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీ మొక్కలను పరిశీలించేందుకు వెళ్లిన సీఎం కార్యాలయ ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్ అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ శ్రీదేవిని అభినందించారు. బుధవారం కోరుట్ల నర్సరీని పరిశీలించిన అనంతరం గాగిళ్లాపురం నర్సరీ మొక్కలను పరిశీలించడానికి వచ్చిన ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్ మొక్కల సంరక్షణపై అభినందించారు. నర్సరీలో మొక్కలు పచ్చగా ఉండడంతో సమయానుకూలంగా నీటిని అందిస్తుండటంతో నర్సరీలో ఏ ఎక్క మొక్క ఎండిపోకుండా ఉన్నాయని వారిని అభినందించారు. వన సేవకులైన వెంకటయ్య, లక్ష్మమ్మను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష్మమ్మకు ఆడ పిల్లలు ఎంత మం ది, ఏ పాఠశాలలో చదువుతున్నారో అడిగి తెలుసుకున్నా రు. ఆడ పిల్లలను మంచిగా చదివించి, ఉద్యోగం సంపాదించే విధంగా కూలీ పని చేసి పిల్లల చదువుకు ఖర్చు చేయాలని అన్నారు. పిల్లల చదువే మన ఆస్థిగా భావించాలని అన్నారు. మా నాన్న నన్ను చదివించినందుకే ఈ రోజు మీ ముందు ఇలా వచ్చే అ వకాశం వచ్చిందని గ ర్వంగా చెప్పుకున్నారు. అభినందించిన వారిలో జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, దేవరకొం డ ఆర్డీఓ లింగ్యానాయక్, డీఎఫ్ఓ శాంతారామ్, ఎఫ్‌డీఓ సుదర్శన్ రెడ్డి, రవి, ఎఫ్‌ఆర్‌ఓ సర్వేశ్వర్‌లు ఉన్నారు.


సెక్షన్ ఆఫీసర్ శ్రీదేవిని అభినందిస్తున్న ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్

ప్రియాంక వర్గీస్‌కు కలెక్టర్ స్వాగతం

దేవరకొండ, నమస్తేతెలంగాణ : దేవరకొండ పట్టణానికి వచ్చిన సీఎం కార్యాలయ ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్‌కు నల్లగొండ జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ స్వాగతం పలికారు. బుధవారం దేవరకొండకు వచ్చిన సందర్భంగా స్థానిక ఐబీలో ఆమెకు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఆర్డీవో గుగులోతు లింగ్యానాయక్ ఉన్నారు.

విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం డివిజన్ కమిటీ ఎన్నిక


విశ్వ బ్రాహ్మణ పురోహిత సంఘం డివిజన్ కమిటీ సభ్యులు

దేవరకొండ, నమస్తేతెలంగాణ : నల్లగొండ జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత అర్చక సంఘం దేవరకొండ డివిజన్ కమిటీని బుధవారం స్థానిక వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా చేపూరి పూర్ణాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా మల్లోజు నర్సింహాచార్యులు, కోశాధికారిగా మల్లోజు వీరాచార్యులు, గౌరవాధ్యక్షుడిగా సుంకోజు మల్లయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెకంటి శ్రీనివాసాచారులు, జిల్లా కోశాధికారి శిలోజు విష్ణువర్ధనాచారి, జిల్లా ప్రచార కార్యదర్శి రామోజు వెంకటాచార్యులు, జిల్లా ఉపాధ్యక్షులు నారాబత్తోజు వెంకటాచార్యులు, కలకుంట్ల కోటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


సీఐకు చెక్కును అందజేస్తున్న కిరాణ సంఘం సభ్యులు

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి :సీఐ

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ శంకర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండల కేంద్రానికి చెందిన కిరాణ మర్చంట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దేవరకొండ జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ చేతుల మీదుగా రూ.1 లక్ష చెక్కును విరాళంగా సీఐకి అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ శంకర్‌రెడ్డి, కిరాణ అసోషియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు సముద్రాల కిరణ్, తడకమళ్ల శ్రీను, ఉపాధ్యక్షుడు ఆలంపల్లి విజయ్, కోశాధికారి వీరమళ్ల వెంకటయ్య, గోవర్ధన్‌రెడ్డి, హెచ్‌సీ సత్యనారయణ, సిబ్బంది ఉన్నారు.

మండలంలో జడ్పీసీఈఓ పర్యటన


మర్రిగూడెంలో సీసీరోడ్లను పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ హనుమానాయక్

మాడ్గులపల్లి : మండలంలో పంచాయతీరా జ్ పరిధిలో ని ర్మించిన పనుల ను బుధవారం జడ్పీ సీఈవో హనుమానాయక్ తనిఖీ చే శారు. మాడ్గులపల్లిలో ఎమ్మె ల్యే నిధులు రూ.5లక్షలతో మంజూరైన సీసీరోడ్డును, మర్రిగూడెంలో ఎమ్మెల్సీ నిధులు రూ.5లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును, కేశవపురంలో ఎమ్మెల్యే నిధులు రూ.4లక్షలతో మంజూరైన సీసీ రోడ్డును, ధర్మాపురంలో ఎమ్మెల్సీ నిధులు రూ.5లక్షలతో మంజూరైన ఎల్‌ఈడీ లైట్లను ఆయన పరిశీలించారు. అనంతరం కేశవపురంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మాడ్గులపల్లి తిప్పర్తి ఎండీవో మహేందర్‌రెడ్డి, సర్పంచ్ పుల్లెంల సైదులు, పంచాయతీరాజ్ ఏఈ నరేష్, కన్నెకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి పీతాంబరెడ్డి, చింతపెల్లి సైదిరెడ్డి, దర్శం రాంబాబు, రాజు, రావుఫ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

'చెరువుకు కాల్వ ఏర్పాటు చేయాలి'

దామరచర్ల : మండలంలోని వాచ్యాతండా చెరువుకు కాల్వతో పాటు లిఫ్ట్ ఏర్పాటు చేయాలని టీఆర్‌ఎస్ నాయకుడు లావూరి శ్రీనునాయక్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును నవయూత్ సంఘం సభ్యులు కలిశారు. స్పందించిన ఎమ్మెల్యే ఐబీ, ఎన్ఎస్పీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లావూరి రమేష్, భంగ్యానాయక్, బాలాజి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

- టీఆర్‌ఎస్ నాయకుడు గడ్డంపల్లి రవీందర్


మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ నాయకుడు గడ్డంపల్లి రవీందర్

నాగార్జునసాగర్ : ఈ నెల 10 నుంచి 17 వరకు హిల్‌కాలనీ బీసీ పాఠశాలలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు టీఆర్‌ఎస్ నాయకుడు గడ్డంపల్లి రవీందర్ తెలిపారు. బుధవారం నాగార్జునసాగర్ విజయవిహార్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడల్లో ప్రతిభ కనపరిచిన 20మంది క్రీడాకారులకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ఉచిత శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నిడమనూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, యాసని చంద్రారెడ్డి, నడ్డి శంకర్‌యాదవ్, తన్నీర్ సతీష్, రమేష్ పాల్గొన్నారు.


మంత్రికి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

మంత్రిని కలిసిన టీఆర్‌ఎస్ నాయకులు

దామరచర్ల : రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాడాన్ని హర్షం వ్యక్తం చేస్తు బుధవారం మండల టీఆర్‌ఎస్ నాయకులు చల్లా అంజిరెడ్డి, బాలాజినాయక్, లక్కీనాయక్‌లు హైదరాబాద్‌లో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబసభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలోజాగ్రత్త అవసరం. మీ శత్రువుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

వృషభం : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకా యిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజ యం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభ వార్త వింటారు. మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు.

మిథునం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ స్వంత మవు తుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకో వటం మంచిది. వ్యాపార లావాదేవీలకు అనుకూలం కాదు.

కర్కాటకం : దూరప్రదేశంనుంచిఒకశుభవార్తవింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణించేసే అవకాశ ముంటుంది. బంధువులనుకలుసుకుంటారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

సింహం : ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధమైన సమస్యలుకానీ, ఎలర్జీబారిన కానీపడే అవకాశముంటుంది మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్అవు తారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కన్య : ఈరోజుమీకుఆనందంగా, లాభదాయకంగాఉంటుంది. అను కోని మిత్రులనుకలవటం, వారితో రోజును ఆనందంగా గడపటం చేస్తారు. అలాగే మీకుటుంబసభ్యులనుకలుసుకుంటారు. ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల నుంచిఅనుకోనిలాభంవస్తుంది.

తుల: ఈరోజు వృత్తిపరంగా అనుకూలంగాఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయి దా పడుతున్నపనులుపూర్తవుతాయి. ఉద్యోగ విషయంలో విదే శీ యానానికి సంబంధించిశుభవార్తవింటారు. మీప్రతిభకు గు ర్తింపు లభిస్తుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

వృశ్చికం: ప్రయాణించేసేఅవకాశంఅధికంగాఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తఅవసరం. ఉదర, ఛాతిసంబంధ అనారోగ్యా ల వలన ఇబ్బందిపడే అవకాశముంటుంది. నిద్ర లేమి కార ణం గా రోజంతాఏదో తెలియని అసౌకర్యంగా ఉంటుంది. మి త్రులతో కలిసి ఆధ్యాత్మికక్షేత్ర దర్శనంచేసే అవకాశముంటుంది.

ధనుస్సు: మీసహోద్యోగులతో, పైఅధికారులతో కొంత సామరస్యపూర్వకంగాప్రవర్తించటం మంచిది. అనుకోని ఆవేశం కారణంగా వారితో గొడవ జరిగే అవకాశముంటుంది. ప్రయాణంలో అనవసరమైన చిక్కుల్లోఇరుక్కునే అవకా శముంటుంది. బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది.

మకరం: వైవాహిక జీవితంలో అనుకూల మార్పులు చోటు చేసు కుంటాయి. మీ జీవిత భాగస్వామితో ఉన్న సమస్యలు తొలగి పో తాయి. ఉద్యోగంలోఉన్నతికాని, అనుకూల మార్పు కాని చోటు చేసుకుంటుంది. వ్యాపార వ్యవహారాల్లో అనుకూల ఫలి తాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యాపారం ప్రారంభిస్తారు. ఆర్థికస్థితి మెరుగవుతుంది. చర్చలకు, కమ్యునికేషన్‌కు అనుకూల దినం.

కుంభం : వృత్తివిషయంలో అనుకూల మార్పులు చోటు చేసు కుంటాయి. పదోన్నతి కొరకు లేదా నూతన ఉద్యోగం కొ రకు ప్ర యత్నిస్తున్న వారికి అనుకూల ఫలితాలు ఉంటా యి. ఆర్థికస్థితి మెరుగ వుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు.

మీనం: ఆర్థికంగాకొంతసామాన్యంగాఉంటుంది. మీ ఆలోచనలు, సృజనాత్మతకతకు గుర్తిపులభిస్తుంది. మీసంతానంకు సంబంధించి ముఖ్యమైన పనులు పూర్తి చేయగలుగుతారు. మీ జీవిత భాగ స్వామి కి వృత్తిలో ప్రమోషను లేదా అనుకూల మార్పు చోటు చేసుకుం టుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

- ధార్మిక పరిషత్ ఏర్పాటు ఆయన ఘనతే..
- డైరీ ఆవిష్కరణలో తెలంగాణ అర్చక సమాఖ్య సభ్యులు

నల్లగొండకల్చరల్ : దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా బ్రాహ్మణులకు ప్రత్యేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని, సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ, తెలంగాణ అర్చక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చిలుకమర్రి శ్రవణకుమారాచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ పెన్నామోహనశర్మ అన్నారు. నల్లగొండలోని రామగిరిలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ అర్చక సమాఖ్య సమావేశంలో సంఘం 2018 డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. దేవాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు వేతనాలు, ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. పురాతన ఆలయాలను పునరుద్ధరణతో పాటు దూప దీప నైవేద్య పథకాలను అమలు చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు వీరభద్రశర్మ, యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షుడు గాదెభట్ల శంకరశాస్త్రీ, బ్రాహ్మణులు కారంపూడిమోహన చార్యులు, సత్యనారాయణశర్మ, నవీన్‌కుమార్, పద్మనాభచారి, శ్రీనివాస్‌శర్మ, శఠారిచారి పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న తెలంగాణ అర్చక సమాఖ్య సభ్యులు

పూరి గుడిసె దగ్ధం

పెన్‌పహాడ్ : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె పూర్తిగా దగ్ధం అయిన సంఘటన మండల పరిధిలోని దూపాడ్ గ్రామంలో బుధవారం జరిగింది. వివరాలోకి వెళ్తే.. మద్దెల సైదులుకు చెందిన గుడిసెకు ప్రమాదశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరిగి ఒక్క సారిగా మంటలు ఎగిసి పడ్డాయి. అప్పటికే సైదులు కుటుంబ సభ్యులు కూలీ పనులకు వెళ్లారు. గ్రామస్తులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. కౌలుకు తీసుకొని పండించిన 155 బస్తాల ధాన్యం అమ్మగా వచ్చిన రూ.లక్ష , కట్టుబట్టలు, టీవి, తిండి గింజలు సైతం కాలి బూడిదైనట్లు బాధితుడు తెలిపారు. గ్రామానికి చెందిన గుగ్గిళ్ల శ్యాంసన్, అరవిందు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేపట్టగా ఇరువురికి షాక్‌కు గురైయ్యారు. శ్యాంసన్ పరిస్థితి విషమించడంతో సూర్యాపేటకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ పద్మ, జడ్పీటీసీ సభ్యుడు పిన్నేని కోటేశ్వర్‌రావు, సర్పంచ్ గుగ్గిళ్ల సోమయ్య సంఘటనా స్థలానికి చేరుకొని కట్టుబట్టలతో బజారున పడ్డ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈమేరకు జడ్పీటీసీ కోటేశ్వర్‌రావు రూ.5వేలు, సర్పంచ్ సోమయ్య రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

దాతల సహకారం అభినందనీయం

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ :ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల ఆకలి తీర్చేందుకు దాతల చేయూత నివ్వడం అభినందనీయమని జిల్లా ఇంటర్ విద్యాధికారి రుద్రంగి రవి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, పూరె వెంకయ్య, మేరి, శ్రీను, శ్రీనివాస్, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారావు, హేమచందర్, మహేష్, రమేష్, రాంమూర్తి, అంజయ్య ఉన్నారు.

ఖతర్‌లో గల్ఫ్ టీఆర్ఎస్ విభాగం 5వ వార్షికోత్సవం



వార్షికోత్సవంలో గల్ఫ్ టీఆర్ఎస్ విభాగం సభ్యులు

అర్వపల్లి : దోహ ఖతర్ పట్టణంలో టీఆర్ఎస్ గల్ఫ్ విభాగం 5వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఆర్ఎస్ గల్ఫ్ విభాగం గౌరవాధ్యక్షుడు శ్రీధర్ అబ్బగాని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇండస్ట్రియల్ పాలసీని అమలుచేస్తుందని తెలిపారు. ఈ వేడుకల్లో బండారపు శోభన్‌గౌడ్, సుందరగిరి శంకర్, రాజు, మహేందర్, ప్రమోద్, విష్ణు రమేష్, అబ్దుల్లా, ముస్తాక్, వేణుగోపాల్, నర్సయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛ పట్టణాలు

- నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరికి ఓడీఎఫ్ గుర్తింపు
- స్వచ్ఛ భారత్ మిషన్‌లో నూరు శాతం మరుగుదొడ్లు పూర్తి
- ప్రతి పట్టణంలో అవసరాల తగ్గట్టు పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం
- దేవరకొండలోనూ ఇప్పటికే 100శాతం పూర్తయిన నిర్మాణం
- ఉమ్మడి జిల్లా పట్టణాలన్నీ బహిరంగ మల విసర్జన రహితాలే
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పురపాలికల్లో స్వచ్ఛత

నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పట్టణాలు ముందున్నాయి. వందకు వంద శాతం బహిరంగ మల విసర్జన రహిత దేశంగా మార్చే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్(ఎస్బీఎమ్)లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేశాయి. ఉమ్మడి జిల్లాలో నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి, మిర్యాలగూడ, కోదాడ మున్సిపాలిటీలతో పాటు హుజూర్‌నగర్, దేవరకొండ నగర పంచాయతీలున్నాయి. ఈ ఏడు పట్టణాల్లోనూ స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా వచ్చిన ప్రతి అర్హుడైన దరఖాస్తుదారుడికీ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావడం విశేషం. ఈ నేపథ్యంలోనే తాజాగా ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరి పట్టణాలకు కేంద్ర ప్రభుత్వం ఓడీఎఫ్ (బహిరంగ మల విసర్జన రహిత ప్రాంతం) హోదా ప్రకటించింది. 2016లోనే సూర్యాపేట మున్సిపాలిటీ, హుజూర్‌నగర్ నగర పంచాయతీలకు ఈ గౌరవం దక్కింది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.12వేలను ప్రభుత్వం ఖర్చు చేయగా.. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉంది. మున్సిపాలిటీలకు సంబంధం లేకుండా ప్రైవేటు సంస్థలకు కాంట్రాక్టు అప్పగించి వీటి నిర్మాణాలు పూర్తి చేశారు. కొన్ని పట్టణాల్లో గతంలోనే నిర్మించిన టాయిలెట్లకు ప్రధాన మురుగునీటి వ్యవస్థలతో సంబంధాలు లేకపోవడంతో వాటి పునరుద్ధరణ కోసం ఒక్కో టాయిలెట్‌కు రూ.7వేలు వెచ్చించారు.

ఏడు పట్టణాల్లో వందశాతం మరుగుదొడ్లు పూర్తి

2016 జూన్‌లోనే ఓడీఎఫ్ ప్రకటన పొందిన సూర్యాపేట మున్సిపాలిటీలో 1867మంది అర్హుల్లో అందరికీ అంతకుముందే మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది. ఇవేకాకుండా పట్టణంలో ప్రస్తుతం 6 పబ్లిక్ టాయిలెట్లు, 7 పీపీటీ మూత్రశాలలు, కొత్త బస్టాండ్ వద్ద మరో షీ టాయిలెట్‌ను పబ్లిక్ కోసం కట్టించారు. 20వార్డులున్న హుజూర్‌నగర్ నగర పంచాయతీని 2016 సెప్టెంబర్ 28న కేంద్ర ప్రభుత్వం ఓడీఎఫ్‌గా ప్రకటించింది. ఇక్కడ 2195 దరఖాస్తులు చేసుకోగా అర్హత సాధించిన 2058టాయిలెట్ల నిర్మాణంతోపాటు రెండు పబ్లిక్ టాయిలెట్లు సైతం పూర్తి చేశారు. భువనగిరి మున్సిపాలిటీలో 957కు 957.. 30 వార్డులున్న కోదాడ మున్సిపాలిటీలో 2248కి 2248 నిర్మాణాలు ఇటీవల పూర్తయ్యాయి. కోదాడలో 5 పబ్లిక్ టాయిలెట్లు సైతం నిర్మించారు. నల్లగొండ పట్టణంలో 6616 మంది దరఖాస్తులు చేసుకోగా.. 4521 అర్హులుగా తేల్చి మంజూరు చేశారు. వాటిని 100 శాతం పూర్తి చేశారు. 9 పబ్లిక్ టాయిలెట్లు నిర్మించారు. మిర్యాలగూడలో 3331 దరఖాస్తులకు 1231 తిరస్కరించి మిగిలిన 2080 నిర్మాణాలతోపాటు ఒక్క షీ టాయిలెట్ ప్రత్యేకంగా ఇటీవల పూర్తి చేశారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులపైన మున్సిపాలిటీల దృష్టి

గతంలోనే సూర్యాపేట, హుజూర్‌నగర్ పట్టణాల్లో తనిఖీలు నిర్వహించిన క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ).. 2016లోనే ఓడీఎఫ్‌గా ప్రకటించింది. తాజాగా నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరికీ ఆ హోదా దక్కింది. 20వార్డులు కలిగిన దేవరకొండ నగర పంచాయతీలోనూ మొత్తం 1343మంది వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం దరఖాస్తులు పెట్టుకోగా 271 తిరస్కరించారు. 1072 మంజూరు చేసి వాటన్నింటినీ ఇటీవలే పూర్తి చేశారు. ప్రస్తుతం దేవరకొండలో పబ్లిక్ టాయిలెట్లు 4 ఉన్నాయి. క్యూసీఐ బృందం తనిఖీలు కొనసాగుతున్నాయి. త్వరలోనే దేవరకొండకు సైతం ఓడీఎఫ్ ప్రకటన రావడం ఖాయంగా కనిపిస్తోంది. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయడంతోపాటు వాటిని పరిశుభ్రంగా నిర్వహిస్తున్న తీరును సైతం పరిశీలిస్తున్న కేంద్రం ప్రతిఏటా ర్యాంకులు ప్రకటిసుంది. మొత్తం 4200 మార్కులు ఉన్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఓడీఎఫ్ పట్టణాలకు 420 మార్కులు కలవనున్నాయి. పట్టణవాసుల ఓటింగ్‌తో కలిపి వచ్చిన మార్కుల ఆధారంగా ర్యాంకులు ప్రకటిస్తారు.



డీఎన్టీ హాస్టల్ వద్ద పబ్లిక్ టాయిలెట్‌ను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారి అరవింద్

దేవరకొండను సందర్శించిన క్వాలిటీ కంట్రోల్ అధికారి

దేవరకొండ, నమస్తేతెలంగాణ: నూరుశాతం ఓడీఎఫ్‌గా ప్రకటన చేయడంలో భాగంగా బుధవారం దేవరకొండలో క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా పరిశీలకుడు అరవింద్ సందర్శించారు. వాడవాడలో తిరిగి మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. పట్టణంలోని 20 వార్డుల పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం 1343 దరఖాస్తులు రాగా 271 దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. మంజూరు చేసిన 1072 మరుగుదొడ్లకు గానూ అన్ని నిర్మాణాలు పూర్తయినట్లు కమిషనర్ పూర్ణచందర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా పరిశీలకుడు అరవింద్‌కు వివరించారు. డిఎన్‌టీ హాస్టల్, ప్రభుత్వ దవాఖాన, బస్టాండ్, విష్ణుకాంప్లెక్స్‌లో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్‌ను పరిశీలించారు. కోర్టు ప్రాంతంలో మహిళలకు, డిండి క్రాస్‌రోడ్డులో పురుషుల కోసం రెండు పబ్లిక్ టాయిలెట్లను ప్రతిపాదించినట్లు కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. ఆయనవెంట మేనేజర్ రవీందర్‌రావు, జూనియర్ అసిస్టెంట్ నరేష్, సిబ్బంది ఉన్నారు.

లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు అందజేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్యం

నల్లగొండ రూరల్: అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన సబ్సిడీ రుణాలను బ్యాంకర్లు వెంటనే అందజేయాలని లీడ్‌బ్యాంకు మేనేజర్ సూర్యం అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన జాయింట్ మండల లెవెల్ బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఇతర కార్పొరేషన్ లబ్ధిదారులకు మంజూరైన సబ్సిడీ రుణాలను బ్యాంకర్లు ఆలస్యం చేయకుండా అందజేయాలన్నారు. అదేవిధంగా రైతులకు క్రాప్‌లోన్లు సకాలంలో అందించి వారికి తోడ్పాటు నందించాలన్నారు. ప్రధానమంత్రి ఫజల్ బీమా యోజన పథకంలో రైతుల నుంచి తీసుకున్న ప్రీమియంను ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లించాలని దీంతో రైతులకు లబ్ధి చేకూరనుందన్నారు. నల్లగొండ ఎంపీడీవో కత్తుల సత్యమ్మ, ఎస్‌బీహెచ్ చీఫ్ మేనేజర్ శివకుమార్, మేనేజర్లు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలు ఎండకుండా చూడాలి

హరితహారం సమీక్షలో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

దేవరకొండ, నమస్తేతెలంగాణ: నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చూడాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అధికారులకు సూచించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం అటవీశాఖ, డ్వామా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చందంపేట మండలం కోరుట్లలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలో మొక్కలు ఎండిపోయాయని, మిగతా నర్సరీల్లో ఇటువంటి పరిస్థితి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయా మండలాల్లోని నర్సరీలను సందర్శించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. మండలల్లో ఆసరా పింఛన్ల పంపిణీని సమీక్షించిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో బయోమెట్రిక్‌తోపాటు, ఇతర ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సక్రమంగా పింఛన్లను పంపిణీ చేయాలన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కూలీలకు వారం రోజుల్లో వేతన డబ్బులు ప్రభుత్వం నుంచి విడుదలకానున్నాయని తెలిపారు. భూ రికార్డుల ప్రక్షాళన ముగిసిందని, మరో దఫా జేసీ, డీఆర్ఓ, ఆర్డీఓల నేతృత్వంలో ప్రత్యేక బృందాలు సర్వేను పర్యవేక్షిస్తాయన్నారు. ప్రక్షాళనలో చేసిన భూవివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. సమీక్షలో ఆర్డీఓ గుగులోతు లింగ్యానాయక్, డీఎఫ్ఓలు సుదర్శన్ రెడ్డి, రవిగోపి, దేవరకొండ తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివోలు మమతాభాయి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, డ్వామా అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

కందుల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతుధర పొందాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకొని రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. నాణ్యమైన కందులను తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతుధర రూ.5450 పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ, సర్పంచ్ అందుగుల ముత్యాలు, ఎంపీటీసీలు వస్కుల తిరుపతమ్మకాశయ్య, చేరిపల్లి కైలాసం, మాడ్గుల లక్ష్మీయాదగిరి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ కేసాని లింగారెడ్డి, అబ్బనబోయిన శ్రీనివాస్‌యాదవ్, చెన్నారం సర్పంచ్ రమావత్ శ్రీనునాయక్, ఎలిమినేటిసాయి, అల్గుల సైదిరెడ్డి, బొడ్డుపల్లి శంకర్, రాజు, హాకా జిల్లా మేనేజర్ వెంకట్‌రెడ్డి, సురేందర్‌నాథ్, ఐలయ్య, మార్కెట్ సెక్రటరి రాజేందర్ తదితరులున్నారు.

నాణ్యమైన కందులు తీసుకురావాలి: హాకా మేనేజర్

కొండమల్లేపల్లి : రైతులు నాణ్యమైన కందులను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాలని హాకా జిల్లా మేనేజర్ వెంకట్‌రెడ్డి అన్నారు. బుదవారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లాలోనే మొదటిసారిగా కొండమల్లేపల్లిలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు విధిగా పాస్‌బుక్, బ్యాంక్ పాస్‌బుక్కు, ఆధార్‌కార్డుతో రావాలన్నారు. త్వరలో నల్లగొండ, హాలియా, చండూరులలో కందుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో హాకా సీనీయర్ అసిస్టెంట్ సురేంద్రనాథ్, ఐలయ్య, మార్కెట్ కార్యదర్శి వేముల రాజేందర్ తదితరులున్నారు.



ప్రమాణం చేస్తున్న జిల్లా కమిటీ సభ్యులు

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడిగా 'ఏడుదొడ్ల'

నీలగిరి: 2018 సంవత్సరం ఉద్యోగుల హక్కుల సాధన సంవత్సరంగా టీఎన్జీవోస్ నిర్ణయించిందని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం టీఎన్జీవోస్ భవన్‌లో సంఘం జిల్లా కమిటీ ఎన్నికలను ఎన్నికల అధికారి మామిడాల రమేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలంగా ఉన్నారని, వచ్చే ఐదారు నెలల్లో ఉద్యోగుల సమస్యల పరిష్కారినికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. నల్లగొండ చారిత్రాత్మకమైన జిల్లా అని సంఘం ఏర్పడినాటి నుంచి ఎన్నికలు ఏకగ్రీవం అవుతున్నాయన్నారు. ఈసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవం అయ్యేందుకు సహకరించిన ఉద్యోగులకు, సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. రెండుమూడు జిల్లాలు మినహా అన్ని జిల్లాలకు ఎన్నికలు పూర్తి చేయడం జరిగిందని, వాటిని కూడా రెండు మూడు రోజుల్లో నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఏడుదొడ్ల రెండోసారి ఎన్నిక

తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏడుదొడ్ల వెంకట్‌రామ్‌రెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ అధ్యక్షుడిగా అయిటిపాముల విశ్వేశ్వర్‌రావు, కార్యదర్శిగా ఎం. శ్రావణ్‌కుమార్, కోశాధికారిగా మోర కమలాద్రి, ఉపాధ్యక్షుడిగా చేపూరి నర్సింహ్మాచారి, వి.లక్ష్మణమూర్తి, వి.మాధవి, దయాకర్‌రెడ్డి, దుర్గా మల్లేశ్వరి, కిరణ్‌కుమార్, దయాకర్‌రావు, శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా పాండునాయక్, ఎండి జాఫర్, టి.రమాదేవి, విజయ్‌కృష్ణ, మోహనస్వామి, శ్రావణ్‌కుమార్, అబ్దుల్ కలీల్, సునిత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీనివాస్, ప్రచారకార్యదర్శిగా లింగస్వామి, కార్యాలయకార్యదర్శిగా భాస్కర్,స్పోర్ట్స్‌కార్యదర్శిగా జావేద్, ఉమెన్స్ సెక్రటరీగా రమాదేవి, సాంస్కృతిక కార్యదర్శిగా పి.శ్రీనివాస్, సభ్యులుగా అబీబ్, గోవర్ధన్‌రెడ్డి, ఎస్.రమ్యసుధ, డి.లక్ష్మమ్మ, ఎ.రామక్రిష్ణారెడ్డి, లక్ష్మణ్, రమేష్, రవికిరణ్, బి. సత్తయ్య, జి.కరుణశ్రీ ఎన్నికయ్యారు.

చెర్వుగట్టు అభివృద్ధికి కృషి

- ఆలయ భూమి అన్యాక్రాంతంపై చర్యలు
- చెర్వుగట్టు ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి


ఆలయ చైర్మన్ నల్ల వెంకన్నను అభినందిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి జగదీష్‌రెడ్డి

నార్కట్‌పల్లి : రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రంగా పేరుగాంచిన చెర్వుగట్టు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టుపై పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత పాలకులు చెర్వుగట్టు దేవస్థాన అభివృద్ధిని పట్టించుకోక పోవడంతో భక్తులు ఇబ్బందులు పడేవారన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకూడదనే సంకల్పంతో ప్రభుత్వం నుంచి అధిక నిధులను కేటాయించి అంచెలంచెలుగా అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దేవాలయానికి భక్తులు కానుకల రూపంలో అందించే ప్రతి పైసా ఆలయ అభివృద్ధికే ఖర్చు చేయాలని అధికారులను కోరారు. దేవస్థానం అభివృద్ధికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక దృష్టి కేటాయిస్తున్నారని అన్నారు. దేవస్థానానికి చెందిన భూమి గత పాలకుల హయాంలో అన్యాక్రాంతమైందని, ఈ విషయమై విచారణ నిర్వహించి దానిని స్వాధీనం చేసుకోవాలని జేసీని ఆదేశించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ కలలు గన్న బంగారు తెలంగాణ సాకారం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నూతన పాలకమండలి కృషి చేయాలని కోరారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెర్వుగట్టు అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడారు. అంతకు ముదు మంత్రికి దేవాలయ ఇన్‌చార్జి ఈఓ సైకం అంజనా రెడ్డి, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పాలకవర్గం ప్రమాణ స్వీకారం..

చెర్వుగట్టు దేవస్థాన చైర్మన్‌గా ఎల్లారెడ్డిగూడకు చెందిన నల్ల వెంకన్న పేరును ధర్మకర్త గౌళీకర్ శ్రీను సూచించగా యామ దయాకర్ బలపర్చారు. అనంతరం ఆయన చేత జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ సులోచన ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికై పాలక మండలి సభ్యులను, చైర్మన్‌ను మంత్రి జగదీష్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటాచారి, ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, వైస్ ఎంపీపీ పుల్లెంల పద్మ ముత్తయ్య, సర్పంచ్ మల్గ రమణ బాలకృష్ణ, ఎంపీటీసీలు నల్ల అనిత, ఉయ్యాల అనిత, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సట్టు సత్తయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ రహీం ఖాన్, జడ్పీటీసీలు మాద యాదగిరి, శేపూరి రవీందర్, ఎంపీడీఓ గుర్రం సురేష్, తహసీల్దార్ పోలా విజయలక్ష్మి, నాయకులు బండా అమృతారెడ్డి, ముంత వెంకన్న, కూకుట్ల దేవేందర్, బాజ యాదయ్య, కొండల్ రెడ్డి, అక్కెనపల్లి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ ప్రగల్బాలు మానుకో..

- ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌కు స్థానం లేదు
- విలేకరుల సమావేశంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి, నమస్తేతెలంగాణ : ఏవో గొప్ప పనులు చేసినట్లుగా ఉత్తర ప్రగల్బాలు పలకడం మానుకోవాలని, అధికారం వస్తుందనే భ్రమలో ఉత్తంకుమార్ రెడ్డి మునిగిపోతున్నారని, 24గంటల విద్యుత్‌పై విమర్శలు చేసే వారిపై విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కనీసం నల్లగొండలో ఒక సమావేశం ఏర్పాటు చేయలేదు కానీ.. అధికారంలోకి వస్తామని కలలు కంటుండడంపై ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ప్రతిపక్షాలు అంటే ప్రభుత్వాలు చేసే పనులపై సద్విమర్శలు చేస్తే బాగుంటుంది తప్పా... అభివృద్ధిని అడ్డుకోజూస్తూ విమర్శలు చేయడం, ప్రజలకు మంచి జరుగొద్దని ఆకాంక్షిస్తే టెర్రరిస్టులు కూడా కాంగ్రెస్ కంటే తామే నయం అనుకుంటారని అన్నారు. ప్రధానంగా రైతులపై కాంగ్రెస్‌కు ఎందుకింత అక్కసు అని ప్రశ్నించారు. విద్యుత్ సరఫరా ఘనత నిజంగా కాంగ్రెస్‌దే అయితే... సోనియా గాంధీ దీనికి మార్గం వేసినట్లైతే మరి 2014లో జరిగిన ఎన్నికల సమయంలో కనీసం ఒక్క ప్రసంగంలో కానీ... మీ మ్యానిఫెస్టోలో కాని ఎందుకు చెప్పలేదన్నారు. ఎన్నికల ముందు కేసీఆర్ వంద సభల్లో విద్యుత్‌పై చెప్పారని గుర్తు చేశారు. 2014 ఎన్నికలకు మీరిచ్చిన మ్యానిఫెస్టో ఎంటీ..? అంతకు ముందు పదేళ్ల పాలనలో ప్రజలకు మీరు ఒరగబెట్టిందేమిటి? అందుకే ప్రజలు మిమ్ముల్ని(కాంగ్రెస్‌ను) తిరస్కరించింద్రని అన్నారు. ప్రజలు అంత అమాయకులు కాదని, మీరు దద్దమ్మలు కాబట్టే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎక్కడ కూర్చోబెట్టాలో అక్కడే కూర్చబెట్టిందని అన్నారు. ప్రజలు చైతన్యంతో ఉద్యమం చేసి కేసీఆర్ వ్యూహంతో రాష్ట్రాన్ని సాధించుకోగా ప్రజలు ఊహించిందాని కంటే అధనంగా రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందన్నారు. మీకు అధికారం రావాలని కోరికలు ఉండొచ్చు.. అయితే ప్రజలకు ఆ ఆలోచన లేదని, మళ్లీ బండ రాళ్లను, ముళ్ల కంపను నెత్తిన ఎత్తుకోవాలని ఎవరూ అనుకోరని, మీ అంత అజ్ఞానులు ఇంకొకరు ఉండరని ఎద్దేవా చేశారు. దమ్ముంటే పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సొంత జిల్లాలోని తన నియోజకవర్గంలో గెలవాలని సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ, 2 పార్లమెంట్ సీట్లు టీఆర్‌ఎస్ కైవసం చేసుకొని గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. సమావేశంలో సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బడుగుల లింగయ్యయాదవ్, గన్నారెడ్డి, ప్రకాష్, ఆనంద్, లవకుశ, నాగిరెడ్డి, నర్సింహారావు, భాషా పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ నరేందర్‌రెడ్డి



యాదగిరికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంఘం చైర్మన్ నరేందర్‌రెడ్డి

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : ప్రజలకు సేవ చేస్తూ ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కట్టంగూర్‌లో టీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనిర్వహించిన జడ్పీటీసీ సభ్యుడు మాద యాదగిరి జన్మదిన కార్యక్రమంలో వారు పాల్గొని యాదగిరికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, ఎంపీపీ కొండ లింగస్వామి, వైస్‌ఎంపీపీ బొడ్డుపల్లి జానయ్య, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ నూక సైదులు, కుందారపు వెంకట్‌రెడ్డి, , సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అయితగోని నారాయణ, ఆకుల సైదులు, చౌగోని ప్రమీల, చెవుగోని సాయిలు, బండారు సుమలత, పబ్బు వెంకన్న, కొరివి యాదగిరి, మంగదుడ్ల వెంకన్న, గుండగోని రాములు, అయితగోని ఝాన్సీనర్సింహ్మా, ఎన్న వెంకట్‌రెడ్డి, పోతరాజు నగేష్, నాయకులు పాపట్ల కవితవెంకట్‌రెడ్డి, నంద్యాల వెంకట్‌రెడ్డి, కొనిపాక సురేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న సర్పంచ్ నారాయణ, ఎంపీటీసీ వెంకటనర్సయ్య

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎరసానిగూడెం, ఈదులూరు సర్పంచులు బండారు సుమలత, ఐతగోని నారాయణ అన్నారు. బుధవారం ఆయా గ్రామాలకు చెందిన గుడెస స్వప్నకు రూ.75వేలు, ఎరసానిగూడెంకు చెందిన సామ భాగ్యమ్మకు రూ.50వేల చొప్పున కల్యాణలక్ష్మి చెక్కులను తహసీల్దార్ కార్యాలయలంలో అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చింత వెంకటనర్సయ్య, ఏఆర్ఐ విజయ, వీఆర్వో కృష్ణయ్య, బండారు శంకర్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : మహేందర్

కేతేపల్లి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీఆర్పీ కె.మహేందర్ కోరారు. మండలంలోని బొప్పారంలో జీపీడీపీ కమిటీలకు బుధవారం నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ జ్యోతి కమిటీ సభ్యులు గ్రామాల అభివృద్ధిలో ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు.

కార్యక్రమంలో సర్పంచ్ కె.లింగయ్య యాదవ్, ఎంపీటీసీ మోహన్‌కుమార్, ఉపసర్పంచ్ నీలం మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు పంపిణీ

చిట్యాల : ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో మృతి చెందిన సభ్యులకు గుండ్రాంపల్లి సింగిల్ విండో చైర్మన్ అంతటి శ్రీనివాసు బుధవారం చెక్కులను పంపిణీ చేశారు. సంఘం సభ్యులు గోపగోని మారయ్య, పాలెం నారయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. డీసీసీబీ నుంచి మంజూరైన రూ.10వేల చెక్కులను మృతుల కుటుంబ సభ్యులు బుధవారం ఏపూరులో అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాలెం మల్లేశం, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు పకీరు పద్మారెడ్డి, సర్పంచ్ సైదులు, గుమ్మి వెంకట్‌రెడ్డి, మన్నె అయిలయ్య, తాటి మానస తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

నకిరేకల్ : మొట్టమొదటి మహి ళా ఉపాధ్యాయురాలు సావిత్రీబా యి పూలే జయంతిని బుధవారం పలుపార్టీల, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. టీఆర్‌ఎస్, తెలంగాణ ఇంటి పార్టీ, జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్, టీఎస్‌యూటీఎఫ్, టీ మాస్ ఫోరం, సీపీఎం, వ్యవసాయ కార్మి క సంఘం ఆధ్వర్యంలో పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాలలో ఉపసర్పంచ్ మంగినపల్లి రాజు, టీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొండ వెంకన్న, ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, తెలంగాణ ఇంటిపార్టీ రాష్ట్ర నాయకురాలు చెరుకు లక్ష్మి, వనం నరేందర్, అయిటిపాముల గిరి, జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దైద రవీందర్, జాతీయ మహిళా ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా కన్వీనర్ వాణిశ్రీ, విజయలక్ష్మి, వేణుగోపాల్, నవీన్‌రెడ్డి, టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు కందాళ ప్రమీల పాల్గొన్నారు.



నకిరేకల్ : సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



చిట్యాల : గ్రంథాలయంలో సావిత్రీబాయిపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్ననాయకులు

చిట్యాల : దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, అభ్యుదయవాది శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతిని మండలంలో నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ బెల్లి సత్తయ్య, ఎంపీటీసీ సభ్యుడు రెముడాల మల్లేశం, టీఆర్‌ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు తాడూరి చంద్రం, జహీరుద్దీన్, వనం అంజయ్య, రాజు, గుంటోజు శ్రీనివాసచారి, అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు. చిన్నకాపర్తిలోని సౌమ్య విద్యామందిర్‌లో జరిగిన కార్యక్రమంలో బొడిగె విజయ్‌కుమార్, శ్రీనివాసులు, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాగృతి నకిరేకల్ నియోకవర్గ ఇన్‌చార్జి కంభంపాటి సతీష్, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు రాధారపు రేణుక, పోకల అనసూయ, ఊడుగు కలమ్మ, రమేష్, కృష్ణ, అండాలు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : టీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌లో మహాత్మా సావిత్రీబాయి పూలే జన్మదినాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కొమ్మనబోయిన మహేశ్, జిల్లా పృధ్వీ, వంగాల సాయి, మర్రి లింగస్వామి, మేడబోయిన కళ్యాణ్, ఎస్‌కే షరీఫ్, మురళి, రాజు, నరేష్, శ్రీకాంత్, శివ, మత్స్యగిరి, శేఖర్ తదితరుల పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

నకిరేకల్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. పట్టణానికి చెం దిన చెనగాని బక్కమ్మ, దున్న కవిత, బోయిల రవిళ, తీగల ఆదెమ్మ (మండలాపురం)లకు రూ.75వేలు, ఆలె లక్ష్మికి రూ.51వేలు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పూజర్ల శంభయ్య, సోమా యాదగిరి, ఉపసర్పం చ్ మంగినపల్లి రాజు, ఎంపీటీసీ పుట్ట సరిత సత్యనారాయణ, కొండ వెంకన్న, గాదగోని కొండ య్య, పెండెం సదానందం, రాచకొండ వెంకన్న, యాతాకుల కిరణ్, గునగంటి రాజు, వేర్పుల సైదులు, చెవుగోని శ్రీను, చెవుగోని శంకర్, వంటెపాక శ్రీను, మోయిజ్, చంద్రమౌళి, నాగాచారి, నాగరాజు, రామకృష్ణ, శ్రీను, లక్ష్మయ్య, చంటి పాల్గొన్నారు.



నకిరేకల్ : లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల : గ్రామీణప్రాంతాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చే సుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాలలోని సాయి ద్వారకాపురి కాలనీలో నిర్వహించిన పర్‌ఫెక్ట్ దంత వైద్యశాలను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నల్లగొండ నియోకవర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎంపీపీ బట్టు అరుణఅయిలేష్, జడ్పీటీసీ శేపూరి రవీందర్, సర్పంచ్ గుండెబోయిన శ్రీలక్ష్మిసైదులు, ఎంపీటీసీ రెముడాల మల్లేశం, బెల్లి సత్తయ్య, పాటి నర్సిరెడ్డి, పాటి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ


నకిరేకల్ : ఫొటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ సొసైటీ, మండలంలోని తాటికల్‌లోనిలోక రక్షకుని ప్రార్ధన మందిరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. కార్యక్రమాలలో మార్కెట్ చైర్మన్ మొగిలి సుజాత యాదయ్య, ఎంపీటీసీ మిర్యాల చంద్రశేఖర్, సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు వేహుమాధవ్, సునిల్‌కుమార్, రవికుమార్, నకిరేకల్ అధ్యక్షుడు సైదులు, శ్రీను, మహేందర్, వెంకన్న, గౌస్, రాజేష్, వర్మ సైదులు, గోపి, సంధ్యరవి, శ్రీనివాస్, వీరస్వామి, ప్రభాకర్, ప్రవీణ్, భావనారుషి, సర్పంచ్ మంజుల సుధాకర్, కొండయ్య, చర్చి పాస్టర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

చెర్వుగట్టు ఆలయ ధర్మకర్త దయాకర్‌కు ఘన సన్మానం

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి నూతన ధర్మ కర్తగా ఎన్నికైన యామ దయాకర్‌ను తమ కుటుంబ సభ్యులు బుధవారం గుట్టపై ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరారు. ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సన్మానం చేసినవారిలో శివకోటి కేశవులు, నెహ్రూ, దామోదర్, నూక వాసు, మంచికంటి రవి, చిరంగి నర్సయ్య, ఊర శ్రీనివాస్ పాల్గొన్నారు.



దయాకర్‌ను సన్మానిస్తున్న కుటుంబ సభ్యులు

మహేందర్ కుటుంబానికి ఆర్థిక సాయం

చిట్యాల : మండలంలోని వెల్మినేడు గ్రామానికి చెందిన కడారి మహేందర్ ఇటీవల మృతి చెందటంతో అతని కుటుంబానికి గ్రామానికి చెందిన యాదవ సంఘం తరుపున రూ.50వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పెద్దగొల్ల దేశబోయిన భిక్షమయ్య, ఎంపీటీసీ నెల్లికంటి నర్సింహ, చీమల వీరేశం, బైకాని నాగరాజు, చిర్రబోయిన సత్తయ్య, మాదగోని యాదయ్య, ఏర్పుల నర్సింహ, ఏల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేస్తే గుర్తింపు : సీఐ

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : ప్రతి వృత్తిలో అంకిత భావంతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని నకిరేకల్, శాలిగౌరారం సీఐలు సుబ్బిరామిరెడ్డి, క్యాస్ట్రోరెడ్డి అన్నారు. కట్టంగూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన ఎండీ.యూసఫ్‌జానీకి బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రంజిత్, రజినీకాంత్, గోవర్ధన్, నర్సింహారావు, ఏఎస్ఐ వెంకన్న, పోలీస్ సిబ్బంది మురళీకృష్ణ, వెంటేశ్వర్లు, సోమయ్య, రాంమోహన్, సైదులు, ప్రభాకర్, ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

- **నకిరేకల్ :** ఏఎంఆర్పీ కాలువలు, డిస్ట్రిబ్యూటరీ కాలువల్లో నిర్వహణ లోపంతో నీరు వృథాగా పోతుందని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి సామ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాలువల్లో కంపచెట్లు విపరీతంగా పెరగడంతో పాటు పలు ప్రాంతాలలో గండ్లు పడ్డాయన్నారు. అధికారులు వెంటనే స్పందించి చెట్లను తొలగించి కాల్వల గండ్లు పూడ్చి సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
- **నకిరేకల్ :** ప్రభుత్వం క్వింటాలు పత్తికి రూ.6వేల మద్దతు ధర ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి కోరారు. పట్టణంలోని పత్తి మిల్లులో జరుగుతున్న పత్తి విక్రయాలను పరిశీలించారు. కార్యక్రమంలో కొండగూడూరు సత్యనారాయణచారి, గోపిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, బొల్ల శ్రీనివాస్, చెట్టుపల్లి శ్రీనివాస్, కురిమిళ్ల పరశురాం పాల్గొన్నారు.

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : ఎస్ఎఫ్ఐ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు దుప్పెల్లి చిన్నా అన్నారు. బుధవారం కట్టంగూర్‌లో జరిగిన సంఘం మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండోబోయిన గణేష్, ముఖ్య కార్యదర్శిగా ముస్కు రాజులతో పాటు 15మంది సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో ఆకు ల సాయి, ప్రణయ్, రమేష్, మహేష్, కార్తీక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుల సరస్వతి సావిత్రీబాయి పూలే

- సాగర్ నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య
- పట్టణంలో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు
- మహిళలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడిన నేతలు



సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నోముల నర్సింహయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు, నాయకులు

నల్లగొండక్రైం, నల్లగొండ రూరల్: చదువుల సరస్వతి సావిత్రీబాయి పూలే అని సాగర్ టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్లాక్‌టవర్‌లో జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద సాయిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాలు, అంటరానితనం నుంచి బయట పడాలంటే చదువు ఒక్కటే మార్గమని భావించిన జ్యోతిరావుపూలే తన భార్య సాయిత్రీబాయి చదువు నేర్పి మొదటి మహిళా టీచర్‌గా తయారు చేశారన్నారు. బలహీన వర్గాల ప్రజలకు చదువు నేర్పి బలహీన వర్గాల సరస్వతిగా ఆమె నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ బలహీనుల, బీసీల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చక్రహరి రామరాజు, వైద్యుల సత్యనారాయణ మాట్లాడుతూ సాయిత్రీబాయిపూలే బలహీన వర్గాల కోసం కృషి చేశారన్నారు. కార్యక్రమంలో చొల్లేటి ప్రభాకర్, సంఘం నాయకులు దుడుకు లక్ష్మీనారాయణ, కాసోజు విశ్వనాథం, కూరెళ్లి విజయ్‌కుమార్, చొల్లేటి రమేష్, రమణచారి, శంకర్, సాయిబాబా, కన్నెకంటి సత్యనారాయణ, రమేష్, లక్ష్మయ్య, అరుణ, యాదమ్మ, జనార్దన్‌గౌడ్, చిలుకరాజు సతీష్, భిక్షమయ్య, వెంకటేశ్వర్లు, రాజు, సీతారాములు, శంకర్, రాములు, పారేపల్లి ఆంజనేయులు, శ్రీనివాస్ , రాజు, రవి, లక్ష్మమ్మ, రమ్య సుధ పాల్గొన్నారు.

ఎన్జీ కాలేజీలో....

నల్లగొండకల్చరల్: నల్లగొండలోని ఎన్జీ కాలేజీలోని గ్రంథాలయంలో సావిత్రీబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ రావుల నాగేందర్‌రెడ్డి పూలమాల వేసి నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా.బెల్లియాదయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ ఏడుకొండలు, అధ్యాపకులు దీపిక, నర్సింహ పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో.....

టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రామగిరిలోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, కళాశాల ప్రిన్సిపాల్ అలివేలు, పట్టణాధ్యక్షుడు పెరిక దివాకర్, సత్యనారాయణ, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఎంబీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో....

ఎంబీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్లాక్‌టవర్‌లో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చిలుకరాజు చెన్నయ్య, నర్సింహ, యాదగిరి, భరత్, భిక్షం పాల్గొన్నారు.

టీమాస్ ఆధ్వర్యంలో.....

29వ వార్డు కతాల్‌గూడెం ప్రాథమిక పాఠశాలలో టీమాస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సమభావన సంఘాల సమాఖ్య అధ్యక్షురాలు దండెంపల్లి సరోజ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం ధనమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో....

కేవీపీఎస్ ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ సెంటర్‌లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో.....

ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, తుమ్మల పద్మ, యాదమ్మ, విజయలక్ష్మమ్మ, నాగరాణి పాల్గొన్నారు.

యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో

తెలంగాణ యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో 39 వార్డులోని వీటీకాలనీలో సాయిత్రీబాయి పూలే చిత్రపటానికి టూటౌన్ ఎస్ఐ శేఖర్, ఏఎస్ఐ విజయారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

తెలంగాణ బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు చిలుకరాజు చెన్నయ్య, జిల్లా అధ్యక్షుడు సిరసనవాడ నరసింహ, గడాలే నరేష్, దాసోజు శ్రీరాములు, వెంకటాచారి ప్రశాంత్, క్రాంతి కుమార్, సతీష్, బీసీ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను పట్టణంలోని యాదవ సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక కన్వీనర్ సోమగాని శంకర్ గౌడ్, కోకన్వీనర్ పల్లెబోయిన కాశీరాములు, విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ట్రస్మా ఆధ్వర్యంలో...

సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను పట్టణంలోని ట్రస్మా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంట్ల అనంతరెడ్డి, జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో.....

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను స్థానిక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్ గౌడ్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

సావిత్రీబాయి పూలే ఆదర్శనీయం: నూకల

శివాజీనగర్: బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్‌రెడ్డి

ప్రిన్సిపాల్ నర్సిరెడ్డికి ఘన సన్మానం



నర్సిరెడ్డిని సన్మానిస్తున్నబాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు

నల్లగొండ విద్యావిభాగం: ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మందడి నర్సిరెడ్డిని బుధవారం కళాశాల ఆవరణంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థుల ప్రగతి కోసం, పేద విద్యార్థుల ఉన్నతి కోసం శ్రమించడానికి మరోసారి అవకాశం కలిగిందన్నారు. అనంతరం సాయిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అరుణ్‌కుమార్, పద్మావతి, శిల్ప, విజయలక్ష్మి, జ్యోతి మునావర్, నుస్రత్, శోభారాణి, మృదుల, దేవమణి ఆయేషా, మంగమ్మ, మోహన్‌రావు, రమేష్, విజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసదస్సును విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనంతరెడ్డి

నల్లగొండ విద్యావిభాగం: ట్రస్మా ఆధ్వర్యంలో ఈనెల 7న ఏచూరి గార్డెన్స్‌లో నిర్వహించనున్న విద్యాసదస్సును విజయవంతం చేయాలని ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంట్ల అనంతరెడ్డి, జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యాసదస్సు సందర్భంగా ట్రస్మా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడంతోపాటు అవయవదానం ప్రమాణం ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల్లో సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నిరుపేద ఉపాధ్యాయులు ముగ్గురికి ఒక్కొక్కరికీ వంద గజాల చొప్పున ఇళ్ల స్థలాలు, పంపిణీ పత్రాలను మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నామన్నారు. సదస్సులో ట్రస్మా డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ట్రస్మా ప్రచార కార్యదర్శి పాముల అశోక్, ఎండీ. అజీజ్ షరీఫ్, బంగారు భాస్కర్, భిక్షమయ్య, నర్సింహ, జి.వి.రావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అయ్యప్ప సేవాసమితి చేయూత



స్కూల్ బ్యాగ్స్ అందచేస్తున్న సేవసమితి నిర్వాహకులు

నల్లగొండ కల్చరల్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు అనాథ పిల్లలకు చేయూతనిచ్చేందుకు హరిహరపుత్ర అయ్యప్ప సేవాసమితి ముందుకొచ్చింది. బుధవారం నల్లగొండలోని బస్టాండ్ సమీపంలో పడవ హాస్టల్(బాలసదన్) విద్యార్థులకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్కూల్ బ్యాగ్స్, చెప్పులు అందచేశారు. ప్రతిఒక్కరూ సేవదృక్పథంతో అనాథలకు చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, ప్రధానకార్యదర్శి సోము, సభ్యులు పాల్గొన్నారు.

ఈ నెల 6న జాబ్‌మేళా

నల్లగొండవిద్యావిభాగం: కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సహకారంతో నిరుద్యోగులకు ఉమ్మడి జిల్లాలోని ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ బాలుర, వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు సీఈఓ గోనారెడ్డి, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జి సందీప్ బుధవారం తెలిపారు. వివరాలకు 9885659807 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేడు లూయిస్ బ్రెయిలీ జయంతి

నల్లగొండ విద్యావిభాగం: పట్టణంలోని అంధుల పాఠశాలలో గురువారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు డ్యాబ్ సంస్థ ప్రధానకార్యదర్శి పానుగోటి చొక్కారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఎస్పీ శ్రీనివాసరావులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

'రోగేత్'లో అనాథ పిల్లలకు దుప్పట్లు పంపిణీ

రామగిరి: నల్లగొండలోని రోగేత్ స్నేహభవన్‌లో పసునూరు జైశంకర్ 6వ వర్ధంతి సందర్భంగా జైశంకర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు, సడ్డీమెటీరియల్ అందచేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, విజయ్, సత్యనారాయణ, వెంకటాచారి, నర్సింహాచారి, చల్మాయాచారి, అర్జునాచారి, కృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

రాములు మృతికి సంతాపం

నల్లగొండక్రైం: ఎన్జీకాలేజీ రిటైర్డ్ కామర్స్ లెక్చరర్, సీనియర్ వాకర్ రాములు మృతికి ఎన్జీ కాలేజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్, శౌరయ్య, డాక్టర్ పుల్లారావు, బీమార్జున్‌రెడ్డి, జి.లింగయ్య పాల్గొన్నారు.

యువత సామాజిక బాధ్యతతో మెలగాలి

నల్లగొండక్రైం: యువత సామాజిక బాధ్యతను కలిగి ఉండి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని క్షేత్ర ప్రచార శాఖ జిల్లా అధికారి గుత్తా కోటేశ్వర్‌రావు అన్నారు. యువత క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండి ఐక్యతను కలిగి ఉండాలన్నారు. దేశభక్తితోపాటు సత్‌ప్రవర్తనతో మెలగాలన్నారు. పట్టణంలోని రాఘవేంద్రకాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో బుధవారం డీఆర్‌డీఏ జేడీఏఎం శ్యాంసుందర్, హరిబాబు ప్రారంభించిన యువ నాయకత్వ శిక్షణ శిబిరంలో మాట్లాడారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో మక్బూల్ అహ్మద్, గంజి రాజేందర్, కౌన్సిలర్ ఫ్లోర్‌లీడర్ మిర్యాల యాదగిరి, ఎర్ర యాదగిరి, నామిని, దయం భూపాల్‌రెడ్డి, రుద్రాక్షి నర్సింహ, చాపల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యాదయ్య మృతి

ఎంజీయూనివర్సిటీ: యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ పానగల్‌లోని నాగార్జున బాలుర హాస్టల్‌లో కుక్‌గా పనిచేస్తున్న యాదయ్య(48) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. యాదయ్య మృతికి సంతాపంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ హరీష్, వార్డెన్ శివశంకర్ పార్థివదేహాన్ని సందర్శించి పుష్పగుచ్ఛం ఉంచి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. పలువురు మిత్రులు సంతాపం వ్యక్తం చేశారు.

చారుమతి చైల్డుకేర్‌లో పుస్తకాలు, స్వీట్లు పంపిణీ

నల్లగొండక్రైం: చారుమతి చైల్డుకేర్‌లో అనాథ పిల్లలకు బుధవారం 12వ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్ పుస్తకాలు, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులను ప్రతిఒక్కరూ ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఐ నాగేశ్వర్‌రావు, నిర్వాహకురాలు శ్యామల నాగసేనిరెడ్డి, శ్రీకాంత్, పాల్గొన్నారు.

విద్యార్థుల అన్నదానం

రామగిరి: చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌లో బుధవారం రాత్రి నల్లగొండలోని డీవీఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ బీఈడీ ఛాత్రోపాధ్యాయులు పిల్లలకు అన్నదానం చేశారు. వారి వెంట కళాశాల అధ్యాపకులు ఎస్. వెంకట్‌రెడ్డి, రవి ఉన్నా. కార్యక్రమంలో చాత్రోపాధ్యాయులు నాగేష్, శంకర్, ఏడుకొండల్, నవీన్, నరేష్, వస్త్రం తదితరులున్నారు.

మొక్కల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

కనగల్: మొక్కల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని కనగల్ ఎంపీడీఓ రాపర్తి భాస్కర్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని జి చెన్నారంలో గ్రీన్ బ్రిగేడ్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన దాదాపు 3000 మొక్కలకు పాదులు తీసి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్‌బ్రిగేడ్ ఆధ్వర్యంలో సంరక్షించడం లాంటి కార్యక్రమాలను చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కూలీలు అందుబాటులో లేకపోవడం, ట్రాక్టర్ బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడం వల్ల నాటిన మొక్కలు ఎండుపోతుండంతో మండల గ్రీన్ బ్రిగేడ్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఏపీఓ స్ఫూర్తిరెడ్డి, సోషల్ వర్కర్ సురేష్‌గుప్తా, ఈవోపీఆర్డీ పార్థసారధి, ఫీల్డ్‌అసిస్టెంట్లు, వీసీఓలు పాల్గొన్నారు.



కాల్వల వెంట నాటిన మొక్కలకు పాదులు తీసి, నీరు పోస్తున్న అధికారులు



సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న జడ్పీటీసీ

సావిత్రీబాయి పూలే జీవితం ఆదర్శం: జడ్పీటీసీ

తిప్పర్తి: సావిత్రీబాయి పూలే జీవీతం ఆదర్శమని తిప్పర్తి జడ్పీటీసీ తండు సైదులుగౌడ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టి మహిళలందరికీ విద్యా బుద్ధులు నేర్పించిన ఘనత సావిత్రీబాయికే దక్కిందన్నారు. కులవివక్షతపై పోరాటం చేసి సామాజిక న్యాయంకోసం పోరాడిన ధీరవనిత అన్నారు. బాల్య వివాహాలు, సతీసహగమనం నుంచి మహిళలను విముక్తి కలిగే వరకూ పోరాడారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మణ్‌రావు, నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, లతీఫ్, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

కనగల్: కనగల్ మండలకేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం యువజన, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పూలే సేవలను కొనియడారు. ఎస్ఎఫ్ఐ, సీపీఎం ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శంకర్, సాయి, ముంత జీర్, సతీష్, ఉమర్, రాంబాబు, నాగేష్, రవి, కిరణ్, సయ్యద్, శివకుమార్, కార్తీక్, నాగరాజు తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎంజీయూ సీవోఈ డాక్టర్ రవి

డీవీఎంలో 'గెట్ టు గెదర్'

రామగిరి: నల్లగొండ చర్లపల్లిలోని డీవీఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో బుధవారం బీఈడీ ప్రథమ, ద్వితీయ సం. ఛాత్రోపాధ్యాయుల గెట్ టు గెదర్ నిర్వహించారు. ఛాత్రోపాధ్యాయులు శాస్త్రీ, జనపద, తెలంగాణ కోలాటంతోపాటు వివిధ అంశాలపై చేసి నృత్యాలు చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంజీయూ సీవోఈ డాక్టర్ రవి హాజరై ఛాత్రోపాధ్యాయులకు దిశ నిర్దేశం చేశారు. ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన గెట్ టు గెదర్‌లో కళాశాల చైర్మన్ కె.రాధాకృష్ణ, కరస్పాండెంట్ దొడ్డ శాంతికుమార్, డీఈడీ, ఎంబీఏ కళాశాలల ప్రిన్సిపాళ్లు శ్రీదేవి, పుష్పాంజలి, సూపరింటెండెంట్ చొల్లేటి శ్రీధర్‌తోపాటు బోధన, బోధనేతర సిబ్బంది, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న ఛాత్రోపాధ్యాయురాలు

అక్షరాస్యతతో ఆదర్శంగా నిలవాలి



వార్డు సభ్యులను సన్మానిస్తున్న వెంకటేశ్వరరావు, కృష్ణయ్య

కనగల్: సంపూర్ణ అక్షరాస్యతతో ప్రతిఒక్కరూ ఆదర్శంగా నిలవాలని సాక్షరభారత్ ఉపసంచాలకులు వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని శాబ్దుల్లాపురం గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు(దళిత మహిళ) వయోజన విద్యా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో మెరుగ్గా రాణిస్తున్నందుకు ఇటీవల ఢిల్లీలో ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా ప్రశాంసాపత్రం అందుకుంది. దీంతో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఎంపీడీఓ కార్యాలయంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఆయా గ్రామాల్లో సాక్షరభారత్ కేంద్రాల్లో చదువు నేర్చుకున్న 11మంది వార్డుసభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో నిరక్షరాస్యుల్ని గుర్తించి వారికి విద్య ప్రాముఖ్యాన్ని వివరించి సులభతరంగా చదువు నేర్పించడంలో కొంతమంది వీసీఓలు సఫలీకృతులవుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొప్పుల కృష్ణయ్య, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ వల్కి వెంకటేశం, ఈవోపీఆర్డీ పార్థసారధి, సూపరింటెండెంట్ షణ్ముకచారి, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

రైతులు పశుసందపై దృష్టి సారించాలి



సదస్సులో మాట్లాడుతున్న ప్రభాకర్

కనగల్: రైతులు పశుసందపై దృష్టి సారించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. మండలంలోని రేగట్టెలో బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీయువకులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి ప్రభాకర్‌తోపాటు కనగల్ ఎస్ఐ దోరెపల్లి నర్సింహులు, చెరక డైయిరీ ఫాం డైరెక్టర్ దేశ్‌పాండే ముఖ్యఅతిథులుగా హాజరై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పది రోజులపాటు నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ డైరెక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, కోఆర్డినేటర్ జనార్దన్, మాజీ జడ్పీటీసీ ఏర్రొల్ల సంజీవ, ఏర్రొల్ల సురేష్, పాలకూరి వెంకటేశం, వేము లు పిచ్చయ్య, రైతు సమతి కన్వీనర్ దోమ్మోటి అంజయ్య, జిల్లా నాగరాజు, బొడ్డు ఖాసీం, రాజేందర్ తదితరులున్నారు.

7 నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

కనగల్: మండలంలోని పోనుగోడు గ్రామానికి చెందిన పెద్ద యాలాద్రి జ్ఞాపకార్థం ఈనెల 7 నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్స్ బొమ్మరబోయిన వెంకన్న, జోగు హరికృష్ణ బుధవారం తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీఫీజు రూ.600 చెల్లించి టీమ్ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాల కోసం 9505498660, 8106368799 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

బీజేపీలో పలువురి చేరికలు



యువకులకు పార్టీ కండువాలు కప్పుతున్న నర్సింహారెడ్డి

శివాజీనగర్: ప్రధాని నరేంద్రమోడి చేపడుతున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై యువత పెద్దఎత్తున పార్టీలో చేరుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం పానగల్ 10,11 వార్డులకు చెందిన సుమారు 50మంది యువకులు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీని బలోపేతం చేసి గెలుపొందేలా కృషి చేయాలని, గ్రామగ్రామాన పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, గడ్డం మహేష్, డబ్బికార్ రాజా, కనకయ్య, తదిపలువుతరులు పాల్గొన్నారు.

5న సంకష్టహర చతుర్థి

నల్లగొండ కల్చరల్: నల్లగొండ తులసీనగర్‌లోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 5న సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ శ్రీనివాస్, మేనేజర్ రుద్ర వెంకటేశం తెలిపారు. రాత్రి 7గంటలకు ప్రత్యేక పూజలు జరుగుతాయని వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులుకావాలన్నారు.

7న పోపా క్యాలెండర్ ఆవిష్కరణ

రామగిరి: పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(పోపా) క్యాలెండర్‌ను ఈనెల 7న ఆవిష్కరిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రావిరాల నర్సయ్య, గూడ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండలోని పద్మశాలి భవనంలో జరిగే కార్యక్రమనికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.



హాలియాలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



నిడమనూరు : ఆదర్శపాఠశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

ఘనంగా సావిత్రీబాయి జయంతి వేడుకలు

- నియోజకవర్గవ్యాప్తంగా నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు

హాలియా, నమస్తే తెలంగాణ : సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం హాలియాలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జవ్వాజి వెంకటేశం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మహిళా వికాసానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెరుపల్లి ముత్యాలు, నాయకులు అవుతా సైదయ్య, పోశం శ్రీనివాస్‌గౌడ్, అనుముల ఏడుకొండలు, గౌని రాజారమేశ్‌యాదవ్, పొదిలి శ్రీనివాస్, పొదిలి కృష్ణ, నామని సుధాకర్, గడ్డం రమణయ్య, కిలారి కృష్ణ, ఇండ్ల అంజిబాబు, కొంగరి రవి, రాపోలు చంద్రయ్య, బూడిద గోవింద్, కూరాకుల రవి, పంగా లక్ష్మ, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, టీమాస్ ఫోరం, ముకుందాపురం యూత్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గుంటోజు నవీన్ కుమార్, అధ్యాపకులు కిరణ్, శ్రీను, శ్రవణ్, మన్మధరావు, సోమయ్య, షమీమ్, విజయ, అన్నపూర్ణ, ముకుందాపురం సర్పంచ్ మండారి శివరామకృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి కొండేటి శ్రీను, బీసీ యువజన సంఘం కో–ఆర్డినేటర్ గజ్జి నాగరాజు, జంపుల రవి, వంశీ, సతీష్, వెంకటేష్, పవన్ పాల్గొన్నారు.



నిడమనూరు : నివాళులర్పిస్తున్న టీమాస్ ఫోరం నాయకులు

తిరుమలగిరి(సాగర్) : మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నలబోతు జయమ్మదుర్గయ్య, ఎస్ఎంసీ చైర్మెన్ అంజయ్య, ప్రధానోపాధ్యాయులు ఇబ్రహిం ఖలీల్, ఉపాధ్యాయులు కొలను శోభారాణి, రాఆపోలు పరమేశ్, పద్మ, పావని బాలకృష్ణ, విజయలక్ష్మి, లింగమ్మ పాల్గొన్నారు.



గుర్రంపోడు : కొప్పోలులో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

గుర్రంపోడు : మండలక పరిధిలోని కొప్పోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఓరుగంటి శ్రీనివాసులు, పీఆర్టీయూ మండల అధ్యక్షకార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, నక్క యుగేందర్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర గుప్త, కుకుడాల శ్రీనివాస్, గఫార్, హకీం, మంజుల, మాధవీలత, ఫాతీమాజహేరా పాల్గొన్నారు.



త్రిపురారం : నివాళులర్పించిన యూత్‌సభ్యులు

త్రిపురారం : మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఇండిపెండెంట్ యూత్ ఆధ్వర్యంలో నివాళుల ర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, దామోదర్, మధు, శ్రీకాంత్, శివ, రాజేష్, కోటేష్, వెంకటేశ్వర్లు, శేఖర్, దత్తు, రామకృష్ణ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- పశువైద్యాధికారి కేశవ్‌అజ్మీర్
- పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

నాగార్జునసాగర్ : పశువులకు సోకే సీజనల్ వ్యాధులపై పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని నాగార్జునసాగర్ (చలకుర్తి) పశువైద్యాధికారి కేశవ అజ్మీర్ అన్నారు. తుంగతుర్తి పంచాయతీ పరిధిలోని రామన్నగూడెంలో బుధవారం పశువులకు ఆయన గాలికుంటు నివారణ టీకాలు వేసి మాట్లాడారు. పాడి రైతులు తమ పశువులకు తప్పక్క టీకాలు వేయించాలని కోరారు. డిసెంబర్ 29నుంచి జనవరి 11 వరకు టీకాల పంపిణీ కొనసాగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో కృష్ణయ్య, చంద్రయ్య, హాజు, రైతులు ముత్యాల్‌యాదవ్, సైదిరెడ్డి, జానపాటి శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : పాడి రైతులు పశుపోషణలో జాగ్రత్తలు పాటించాలని పశువైద్యాధికారి డాక్టర్ శశికళ అన్నారు. మండలంలోని దుగ్గేపల్లి, జి అన్నారం గ్రామాల్లో బుధవారం సిబ్బందితో కలిసి ఆమె టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడి రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గాలికుంటు వ్యాధి టీకాలను పంపిణీ చేస్తుందన్నారు. పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. కార్యక్రమంలో దవాఖాన సిబ్బంది నజీరుద్దీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బర్రెకు గాలికుంటు నివారణ టీకా వేస్తున్న పశువైద్యాధికారి కేశవ అజ్మీర్

'ఆల్ఫా'లో విదేశీ నాణేల ప్రదర్శన



నాణేల ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎస్ఐ ఆరీఫ్

త్రిపురారం : మండలకేంద్రంలోని ఆల్ఫా పాఠశాలలో బుధవారం విదేశీ నాణేల ప్రదర్శనను నిర్వహించారు. ప్రదర్శనను ఎస్ఐ ఆరీఫ్ ప్రారంభించారు. నాణేల ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నిజాం, ఛోళాపైస్, సిల్వర్ కాయిన్స్, నేపాల్, కెన్యా, పనామా, ఇరాన్ దేశా ల నాణేలతోపాటుగా కరెన్సీని ప్రదర్శించారు. నాణేల ప్రదర్శనను ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్యప్రభతోపాటు విద్యార్థుల తల్లిదండ్రు లు ఎంతో ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎంఏ సలీం, కరస్పాండెంట్ ఫాతీమున్నీసా బేగం, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య భవన నిర్మాణ సంఘ కార్యవర్గం

హాలియా, నమస్తే తెలంగాణ : మండల పరిధిలోని ఇబ్రహింపేట గ్రామంలో బుధవారం దొడ్డి కొమురయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్‌కేవీ రాష్ట్రకార్యదర్శి ఎస్‌కె. బషీర్, హాలియా మండలాధ్యక్షుడు ఎస్‌కే. సైదుఉస్సేన్, ప్రధాన కార్యదర్శి జాల రాంబాబు ఆధ్వర్యంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాధ్యక్షుడిగా నంద్యాల పుల్లయ్య, ఉపాధ్యక్షుడిగా పాల్వాయి రమేష్, కార్యదర్శిగా నాదెండ్ల నర్సింహ, ఉపకార్యదర్శిగా అనుముల క్రాంతి, కోశాధికారిగా ముత్యాల కొండల్, ఉపకోశాధికారిగా గజ్జల వెంకటయ్య, కమిటీ సభ్యులుగా ఎస్‌కే ఇస్మాయిల్, బుద్ధుల మహేష్, బొలగం శంకర్, కట్ట కోటేష్, ఎండీ.ఖలీల్ ఎన్నికయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నర్సింహ

ఆడపిల్లల సంరక్షణ సమష్టి బాధ్యత

- ఎంపీపీ నర్సింహ

నిడమనూరు : ఆడపిల్లల సంరక్షణ సమష్టి బాధ్యత అని మండల పరిషత్ అధ్యక్షుడు దాసరి నర్సింహ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అంగన్‌వాడీ టీచర్లకు ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు, ఆడ శిశువు విక్రయాల నిరోధానికి క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ టీచర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఆడపిల్లను భారంగా భావించొద్దనే ఉద్దేశంతోనే ప్రభుత్వం కల్యాణలక్ష్మి, ఉచిత తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు సీడీపీఓ గంధం పద్మావతి మాట్లాడుతూ ఆడపిల్లలు లేని సమాజం అనాథగా మిగులుతున్నదన్నారు. ఆడపిల్లల సంరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. జిల్లాలోని దేవరకొండ ప్రాంతంలో ఆడపిల్లల శిశు విక్రయాలను అరికట్టేందుకు అమలు చేస్తున్న 'ఆడపిల్లయే మన ఇంటిలక్ష్మి' కార్యక్రమం సత్ఫలితాలిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎ.సురేందర్, తహసీల్దార్ మందడి నాగార్జునరెడ్డి, ఎంపీడీఓ తుంగతుర్తి వెంకటాచారి, జడ్పీటీసీ సభ్యురాలు అంకతి రుక్మిణీసత్యం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, ప్రజావెలుగు రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు పోలె రవి, అంగన్‌వాడీ టీచర్లు బొమ్ము సుగుణమ్మ, పోలె మనోహర, అరుణ, పద్మజ, రాజేశ్వరి, వహీదా, విజయలక్ష్మి, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

తిరుమలగిరి(సాగర్) : మండల కేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్, డైరీని సంఘం జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భాషా పండిత పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు మంకెన రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆవుల మధుసూదన్, ఉపాధ్యక్షుడు కొంగరి సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి కేపీ.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రాపోలు పరమేశ్, ముక్కమాల పరుశురాం, పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, నెమలి వెంకట్‌రెడ్డి, అద్దంకి సునీల్, సైదిరెడ్డి, నాగార్జున, విజయలక్ష్మి, కళ్యాణి, పార్వతమ్మ, సీతాకళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

6నుంచి ఎమ్మార్పీఎస్ రెండు రాష్ట్రాల శిక్షణ తరగతులు

నాగార్జునసాగర్ : ఎమ్మార్పీఎస్ రెండు రాష్ట్రాల రాజకీయ శిక్షణ తరగతులను ఈ నెల 6,7వ తేదీల్లో హిల్‌కాలనీలోని విజయవిహార్‌లో నిర్వహించనున్నట్లు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మేడి పాపయ్య తెలిపారు. శిక్షణ తరగతుల వాల్‌పోస్టర్ బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. శిక్షణ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యాక్షుడు లింగాల పెద్దులు, ఆదాస్ విక్రం, చిత్రం శ్యామ్, క్రాంతికుమార్, ప్రభు పాల్గొన్నారు.